# ఈరోజు

సంపుటి 3 సంచిక 232 | హైదరాబాద్, అక్టోబరు 02 సోమవారం 2023 | 4 పేజీలు | వెల : 2.00


## దంపతులపైకి దూసుకెళ్లిన నటుడి కారు



**బెంగళూరు:** కన్నడ నటుడు నాగభూషణ ర్యాష్ డ్రైవింగ్‌తో ఓ మహిళ మృతికి కారణమైనట్టు తెలుస్తోంది. బెంగళూరులో ఆయన నడిపిన కారు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న దంపతులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మహిళ మృతిచెందగా భర్త ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే నటుడు ఇద్దరినీ స్వయంగా ఆస్పత్రిలో చేర్పినట్టు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో రైతుల పేరుతో దోపిడీ..

## బీజేపీతోనే పారదర్శక అభివృద్ధి: ప్రధాని మోదీ



మహబూబ్‌నగర్ ఈరోజు ప్రతినిధి: తెలంగానలో రైతుల పేరుతో దోపిడీ జరుగుతోందని, కాలువలు, ప్రాజెక్టుల పేరుతో నిధులు విడుదల అవుతున్నా ఎక్కడా పనులు జరగడం లేదని విమర్శలు గుప్పించారు ప్రధాని నరేంద్ర మోదీ. మహబూబ్‌నగర్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రైతులకు బీజేపీ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తోందని, పసుపు బోర్డు ప్రకటించిందని అన్నారు. ప్రధాని మోదీ ప్రసంగం ఆయన మాటల్లోనే..

పేదలకు ఇండ్లు, గ్యాస్ ఉచితంగా అందిన్నున్నాం. మహిళల జీవితాన్ని మెరుగు పరిచే కార్యక్రమాన్ని చేపట్టాం. చట్ట సభల్లో మహి ళల ప్రాతినిధ్యం పెరిగింది. మహిళా బిల్లును ఆమోదించు కున్నాం. ఎటువంటి గ్యారెంటీ లేకుండా ముద్రా రుణాలు అందిస్తున్నాం. ఢిల్లీలో ఒక అన్న ఉన్నారనే విషయాన్ని మీరంతా గుర్తుంచుకోండి. 2014 వరకు తెలంగాణలో ఉన్న రహదారులను అభివృద్ధి చేశాం. పల్లె, పట్టణాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాం. తెలంగాణ ప్రజల జీవితాలను మెరుగు పర్చేం దుకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ 9 ఏండ్లలో 2500 కి.మీ రోడ్లను అభివృద్ధి చేశాం. అన్నదాతల ను గౌరవిస్తున్నాం. వారి కష్టా నికి తగిన ఫలితాన్ని కల్పి స్తున్నం నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేలా చేశాం. తెలంగాణలో రైతుల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం ఆదాయ మార్గంగా మార్చుకుందని, సాగునీటి ప్రాజెక్టుల పేరుమీద పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది. దోపిడీ మీరు గమనిస్తున్నారు. రైతు పథకాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోంది. తెలంగాణలో మా సర్కారు లేకున్నా.. రైతులకు మేలు జరిగే పనులు చేపడుతున్నాం. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6,300 కోట్లను ఖర్చుపెట్టి పునరుద్ధరించాం. ప్రధాని కిసాన్? సమ్మాన్? యోజన కింద రైతులకు 10వేల కోట్లను అందించాం. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఎంతో మేలు జరగనుంది. దేశవ్యాప్తంగా జరిగే పసుపు ఎక్స్?పోర్టులో తెలంగాణ ఎక్కవ స్థాయిలో ఉంది. అందుకని ఇక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని భావించాం. పసుపు వంటి బంగారు దినుసులను పండించే రైతులను ఆదుకునేందుకు దేశంలోనే ప్రత్యేకమైన చర్యలు తీసుకుంది.

### జాతీయస్థాయిలో..

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

## మోదీకి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్



మహబూబ్‌నగర్ ఈరోజు ప్రతినిధి: మార్పు కోరుకుంటుంది తెలంగాణ ప్రజలు కాదు.. జాతీయ స్థాయిలో అధికార మార్పు రావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు ట్విట్టర్ వేదికగా మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. నమో అంటే నమ్మించి మోసం చేయడమని తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్టీరింగ్ కేసీఆర్ చేతుల్లో పదిలంగానే ఉందని.. కానీ బీజేపీ స్టీరింగ్ అదాని చేతిలోకి వెళ్లిపోయిందంటూ కేటీఆర్? సెటైర్లు వేశారు. కేంద్రం కిసాన్ సమ్మాన్ కింద ఇచ్చింది కేవలం నామ మాత్రం కానీ.. ఒక చిన్న రాష్ట్రమైన తెలంగాణ కొత్త రాష్ట్రమైనప్పటికీ 70 లక్షల మంది రైతులకు 72 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో వేసిన విషయం తెలుసుకుంటే మంచిదని మోదీకి సూచించారు. రైతుల రుణమాఫీ జరగనే లేదని మాట్లాడటం మిలియన్ డాలర్ జోక్ అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఒక కొత్త రాష్ట్రం రెండుసార్లు రైతుల రుణమాఫీకి నడుం బిగించిందని, అది కూడా ఏకైక సందర్భమని.. తెలంగాణలోనే ఆవిష్కృతమైందన్నారు. అన్నదాత అప్పులు మాఫీ చేసిన జైకిసాన్ ప్రభుత్వం మాదని.. కార్పొరేట్ దోస్తులకు 14.5 లక్షల కోట్ల రుణాలు రద్దు చేసిన నై కిసాన్ సర్కారు మీది అంటూ విమర్శించారు. కర్షకుల రక్తం కండ్ల జూసిన రైతుహంతక రాజ్యం బీజేపీదని, పదేళ్లపాటు విభజన హామీలను పాతరేసి.. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి ఓట్ల వేటలో ఇప్పుడొచ్చి మాట్లాడితే నమ్మేదెవరని చురకలంటించారు. ప్రాజెక్టులతో చుక్క నీరు రాలేదనడం మోదీ అవివేకానికి నిదర్శనమన్నారు. తెలంగాణలో సాగుతోంది సాగునీటి విప్లవం సాగుతుందని, తెలంగాణ రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసిన మీరా మాట్లాడేది? అంటూ నిలదీశారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనమంటే నూకలు తినమన్న కేంద్ర పెద్దల అవమానకర మాటలు తెలంగాణ రైతులు మరిచిపోలేదన్నారు. మీరు ఎన్ని చెప్పినా.. బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లిపోయాయన్నారు. నిన్న కాళేశ్వరం అయినా.. నేడు పాలమూరు ప్రాజెక్ట అయినా.. ప్రపంచ సాగునీటి చరిత్రలోనే అతి గొప్ప మానవ నిర్మిత అద్భుతాలన్నారు. భవిష్యత్తు ఇరిగేషన్ రంగానికే సరికొత్త పాఠాలని, వీటిపై ప్రధాని ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలన్నారు.

# సెంట్రల్ నుంచి స్టేట్ పాలిటిక్స్..

## ఢిల్లీ గ్రిప్ లో తెలంగాణ కాంగ్రెస్



హైదరాబాద్, : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని పవర్ లోకి తీసుకు వచ్చేందుకు ఆ పార్టీ అధిష్టానం సీరియస్ గా దృష్టి పెట్టింది. నేరుగా ఢిల్లీ పెద్దల కనుసన్నల్లోనే రాష్ట్ర రాజకీయాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో.. తెలంగాణను కూడా కీలకంగానే భావిస్తున్నారు. అందుకు కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారు. దీనిలో భాగంగానే ఏఐసీసీ పరిశీలకుల నుంచి నుంచి స్క్రీనింగ్ కమిటీ వరకు అంతా రాష్ట్రానికి సంబంధం లేని నేతలకు బాధ్యతలను అప్పగించారు.దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలకు రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజక వర్గాలకు పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించింది. వీళ్లంతా ఢిల్లీలోని ఏఐసీసీ కీలక నేతలకు సన్నిహితులే. ఈ ఏడాది జూలై14 నుంచి ఈ నేతలంతా ఆయా పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ లలో పలు మార్లు పర్యటించి పార్టీకి పరిస్థితులను పరిశీలించారు. ప్రజలతో పాటు వివిధ వర్గాల నేతలను అడిగి కాంగ్రెస్ పార్టీ గ్రౌండ్ రిపోర్టును సేకరించారు. ప్రతి పదిహేను రోజులలకోసారి ఏఐసీసీకీ నివేదికలు పంపుతున్నారు. కొంత మంది అబ్జర్వర్లు సిక్రేట్ సర్వేల్లోనూ భాగస్వామ్యమవుతున్నారు. ఇక అభ్యర్థులు, అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా పరిస్థితి, పాపులర్ సర్వేల తో పాటు ఎన్నికల సన్నద్ధంపై వ్యూహాలను కూడా మానిటరింగ్ చేస్తున్నారు.

**టిక్కెట్ల పంపిణీలోనూ ఢిల్లీ పెద్దలే..**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి టిక్కెట్ల పంపిణీలో కాంగ్రెస్ పార్టీ పకడ్బందీగా, కచ్చితమైన విధానంతో వ్యవహరిస్తొన్నది. టిక్కెట్ల పంపిణీలో రాష్ట్ర నేతల భాగస్వామ్యం లేకుండానే పార్టీ పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నది. దీనిలో భాగంగానే రాహుల్, కేసీ వేణుగోపాల్ కు అతి సన్నిహితుడైన మురళీధరన్ ను స్క్రీనింగ్ కమిటీకి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గాంధీభవన్ లో అప్లికేషన్ల పరిశీలన, పార్టీ సీనియర్లు, ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ అభిప్రాయాలు, దరఖాస్తుల స్క్రూటినీ వంటి వన్నీ మురళీధరన్ టీమ్ పరిశీలించింది.ఆ తర్వాత ఢిల్లీకి నివేదికలు పంపించింది. తుది స్క్రీనింగ్ కమిటీ మీటింగ్ తర్వాత అభ్యర్థులను ప్రకటించనున్నారు. అయితే రాష్ట్ర నేతలు చాలా మంది తమ అనుచరులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులకు టిక్కెట్లు ఇవ్వాలని ఇటు స్క్రీనింగ్ కమిటీ, ఏఐసీసీ, సెంట్రల్ ఎలక్షన్ కమిటీల ముందు ప్రతిపాదనలు పెడుతూనే ఉన్నారు. వీటన్నింటినీ హైకమాండ్ సున్నితంగా తిరస్కరిస్తున్నది. సర్వేల్లో బెస్ట్ ఫర్మామెన్స్ ఉన్నోళ్లనే అభ్యర్థిగా ఎంపిక చేస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సైతం రాష్ట్ర నేతలకు తేల్చి చెప్పారు.

**ఠాక్రేకు వివరించినా నో ఫైదా..?**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే సిఫారసు చేసినా.. ఈ సారి టిక్కెట్ లభించడం కష్టమనే అభిప్రాయన్ని కొందరు నేతలు వెల్లడిస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత, మాజీ మంత్రులు, సీనియర్లు రిఫర్ చేసినా కూడా జాతీయ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదని సమాచారం.

(మిగతా 2లో..)

# బిసీ, బడుగుల రాజ్యాధికారమే నా ధ్యేయం

**టీడీపీ రాష్ట అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**పరిగిలో ఘనంగా పండుగల సాయన్న విగ్రహ ఆవిష్కరణ**

**హాజరైన మాజీ మంత్రి ఈటెల రాజేందర్, కాసాని వీరేష్, బిత్తిరి సత్తి**



పరిగి, అక్టోబర్ 01ఈరోజు ప్రతినిధి: :పరిగి పెత్తందార్ల గుండెల్లో ఆనాడే రైళ్లు పరిగెత్తించాననవాళ్ల వెన్నులో వణుకు పుట్టించానని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ముదిరాజ్ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఆదివారం పండగల సాయన్న, కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పరిగి–హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు పక్కన వేలాది మంది ముదిరాజ్ మధ్య కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జెండాను, పండగల సాయన్న, క్రిష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కంటే ముందుగా బిత్తిరి సత్తి తనదైన శైలిలో మాట్లాడుతూ ఆకట్టుకున్నాడు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా ఇలా ఏకమై పండుగల సాయన్న విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,కాసాని వీరేష్ బాబు ముదిరాజ్ తో కలిసి అక్కడి నుంచి వేలాధి మందితో భారీ ర్యాలీగా శారదా గార్డెన్స్ కు చేరుకున్నారు. సభా వేదికపై కళాకారులు ఆటపాటలతో అలరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులతోపాటు బీసీ, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ఆనాడు పెత్తందారులు, దొరల గుండెల్లోరైళ్లు పరగిగెత్తించానన్నారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని ముదిరాజ్ కులస్తులు అంతా ఏకమై బీసీ,బడుగు, బలహీన వర్గాలతోకలుపుకొని పోయి పెత్తందారులకు చెర నుంచి రాజ్యాధికారాన్ని లాగేసుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, బడుగు, బలహీన వర్గాల వారికే టికెట్లు కేటాయిస్తానని తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు తప్పకుండా పార్టీలో చేరితే అవకాశం ఇస్తామంటూ సూచించారు. అనంతరం కాసాని వీరేష్ మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆనాటి నుంచి కలలు కంటున్న రాజ్యాధికారం కోసం మనమంతా ఏకం కావాల్సిన అసరం ఎంతైనా ఉందన్నారు. ఆ అవకాశం త్వరలో మన ముందుకు రాబోతుందన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మన ముదిరాజ్ బిడ్డలతోపాటు, బీసీ బడుగు, బలహీన వర్గాల వారికే ఓటు వేసి మనల్ని మనం గెలిపించుకోవాలంటూ పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా ఐక్యమై పోరాడి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ పార్టీలను పక్కన బెట్టి ముదిరాజ్ ఐక్యతకు కృషి చేయాలన్నారు. పరిగి గడ్డపై మున్సిపల్ చరిత్రలో తొలి చైర్మన గా నాకు అవకాశం రావడం ముదిరాజ్ బిడ్డగా గర్విస్తున్నానన్నారు. బిత్తిరి సత్తి మాట్లాడుతూ పరిగి గడ్డపై ముదిరాజు రాజ్యాధికారానికిపై మనమంతా పనిచేయాలన్నారు. టీడీపీ పార్టీ నుంచి కాసాని వీరేశ్ ని పరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచెంద్రయ్య, డాక్టర్ జగన్మోహన్, హన్మంతు ముదిరాజ్, శాంతి బాయి, బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్, నాగేశ్వర్, మాణిక్యం, పర్శమోని బాబయ్య, మధుసూదన్ ముదిరాజ్, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు. పండగల సాయన్న కుటుంబీకులు, పండగ సాయన్న చరిత్రను తెలిపిన వారికి శాలువా పూజలమాలలతో ఘనంగా సత్కరించారు.

## సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలి: మున్సిపల్ చైర్మన్ కాంతయ్య




లక్షెట్టిపేట్: అక్టోబర్ 01 ఈరోజు ప్రతినిధి: సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ ఛైర్మన్ నల్మాసు కాంతయ్య అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేషంట్స్ కు ఏర్పాటు చేసిన ఉచిత రవాణా, భోజన వసతుల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు ఉచిత సేవలు చేసినప్పుడే ఆత్మ సంతృప్తి కలుగుతుందని వివరించారు. అంతకుముందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...నేత్ర సమస్యలతో బాధపడుతున్న పేషంట్స్ కు ఉచిత సేవలు అందించడం సంతోషకరమన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ మాట్లాడుతూ... లక్షెట్టిపెట్ లో లయన్స్ విజన్ సెంటర్ ఏర్పాటు చేశామని, తమ సంస్థ ఉపాధ్యక్షులు, ఆఫ్తాల్మిక్ అధికారి లయన్ సయ్యద్ ఇలియాస్ నేతృత్వంలో నడపబడుతుందని, ప్రతి రోజు ఉచిత కంటి పరీక్షలు చేసి, ఉచిత కంటి శస్త్ర చికిత్సలు లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో కరీంనగర్ లో నిర్వహిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఆసుపత్రి నిర్వాహకులు సయ్యద్ ఇలియాస్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల "స్వచ్ఛ భారత్ "




లక్షెట్టిపేట్ : అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల విద్యార్థులు 'స్వచ్ఛ భారత్'లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. కళాశాల ఆవరణలో సుమారు 50 మంది విద్యార్థులు కళాశాల చరిత్ర విభాగాధిపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఉన్నటువంటి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కళాశాల చరిత్ర విభాగాధిపతి శ్రీనివాస్ మాట్లాడుతూ....విద్యార్థులలో సేవాభావం, పరిసరాల పట్ల అవగాహన కోసం స్వచ్ఛ భారత్ లో పాలుపంచుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ఉంటే మంచి ఆరోగ్యం, ప్రకృతి సమతుల్యం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా రఘురాం




నిర్మల్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ గారఘురాం నియమితులయ్యారు . ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన రఘురాం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా నిర్మల్ జిల్లా ఇంచార్జి గా , ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ 30వ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు బీహార్ రాష్ట్రం బెగుసరాయ్ జిల్లాలో జరిగాయి . ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా పని చేస్తున్నా రఘురాం ను ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు విద్యారంగ సమస్యల పై గత 11 సంవత్సరాల నుండి విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ మండల కార్యదర్శి నుంచి జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగారు .రఘురాం స్వస్థలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ మండలం రాంపూర్ తాండా (పోచారం). మండల స్థాయి విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా రఘురాం నియామకం కావడం పట్ల నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాస్ బైంసా అధ్యక్షుడు నరేష్ కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు విద్యార్థి నాయకులు హర్షం వ్యక్తం

# డీజే మోతలు.. ఆగుతున్న గుండెలు

### ఇటీవల కాలంలో డిజె సాంగ్స్ తో పెరుగుతున్న మృతుల సంఖ్య.. ఇప్పటికైనా యువతలో మార్పు వస్తుందా..



నిర్మల్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: పండుగలు వేడుకలు విందులు వినోదాలు సంబరం ఏదైనా ఇటీవల కాలంలో డీజే మోత మాత్రం తప్పడం లేదు. డీజే మోత తప్పనిసరిగా ఉంటుంది ఇది ఎంత జోష్ పుట్టిస్తుందో అంతే విషాదాన్ని వాళ్ళ కుటుంబాలుకు నింపుతుంది చిన్నారుల దగ్గర నుంచి యువకులు మునలి వాళ్ళ మహిళలు సైతం డీజే దగ్గర నృత్యాలు చేస్తూ శబ్దం శృతిమించి చెవి గుండె జబ్బులకు గురవుతు న్నారు ఒక్కసారి గుండె దడ పెరిగి గుండెపోటుతో మరణాలు కూడా సంభవిస్తున్నాయి ఇటీవల ఉమ్మడి జిల్లాలో పలువురు డీజే ఎదుట డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో చని పోయారు శబ్దం శృతిమించితే ప్రమాదం అని వైద్యులు సూచిస్తు న్నారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జన తెలంగాణ ప్రత్యేక కథనం

**ప్రాణానికి ప్రమాదం**

గతంలో పండుగలు పెళ్లిళ్ల వేడుకల్లో డప్పుల చప్పుడు భాజా భజంత్రీలు నడుమ చేసుకునేవారు తర్వాత బ్యాండ్లు వచ్చి వేడుకకు మరింత అందంగా పెళ్లిళ్లు జరిగేవి తర్వాతి కాలంలో డి జె పాటలుతో జోష్ పెంచారు అది కాస్త శృతి మించి వాతావరణ శబ్ద కాలుష్యం పెరిగి ప్రమాదకరమైన మెదడు గుండె చెవికి సంబంధించిన రోగాలకు గురి అవుతున్నారు అతిశబ్దానికి దగ్గరగా ఉండి డ్యాన్స్ చేయడంతో ఏడాదిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు నుంచి ఐదుగురు మరణించారు చెవి ఇతర రుగ్మతలకు గురై చాలా మంది ఉ న్నారు డీజే లకు బదులు కోలాటాలు సాంప్రదాయాన్ని భాజా భజంత్రీలు పాత పద్ధతిలో డప్పుల చప్పులతో శోభయాత్రలు లేదా పెళ్లి వేడుకలు పండుగలు నిర్వహించుకుంటే మంచిది

**కుప్పకూలిన యువకుడు**

నర్సాపూర్ మండల్ చాక్ పల్లి గ్రామంలో ఇటీవల కాలంలో గణేష్ శోభయాత్రలో వడ్లూరి లక్ష్మణ్ డీజే ఎదుట నృత్యం చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు వివరాల ప్రకారం మండలంలోని చాక్పల్లి గ్రామంలో తొమ్మిది రోజులకు గణేష్ నిమర్జనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డీజే ను ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తున్న సమయంలో లక్ష్మణ్ గణేష్ ఎదుట డ్యాన్స్ చేస్తూ కుప్పకూలాడు ఏం జరిగింది అనీ తేరుకునే లోపే ప్రాణాలు విడిచాడు ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి మృతునికి భార్య కొడుకు కూతురు ఉన్నారు.

దిలావర్పూర్ మండల కేంద్రంలో అప్పటివరకు స్నేహితుల మధ్య శోభయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న యువకుడు ఒక్కసారిగా గుండెపోటు గురై మృతి చెందిన ఘటన దిల్వార్పూర్ మండలం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో దిలావర్పూర్ గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ 26 శనివారం రాత్రి గ్రామంలో కొనసాగిన వినాయకుని శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నాడు విశ్రాంతి తీసుకునేం దుకు కొద్ది దూరంలో కూర్చున్నాడు కూర్చున్న చోటే ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు మిత్రులు వెంటనే 108 వాహనంలో నిర్మల్ లోని ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు మహేష్ ఇటీవల దుబాయ్ నుంచి వచ్చాడని గ్రామస్తులు తెలిపారు

సుప్రసిద్ధ వైద్య నిపుణులు డాక్టర్ కాశీనాథ్

ప్రస్తుత జీవనశైలిలో బద్ధకం విపరీతంగా పెరిగిపోయింది రోజు వారి కార్యక్రమంలో వ్యాయామం తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలి మామూలుగా మనం వెయిట్ లాస్ కావాలి ఫిట్నెస్ కచ్చితంగా అవసరం డీజే సౌండ్ లో వాయిస్ ఎక్కువగా ఉ ండటం వల్ల ఫిట్స్ రూపంలో హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందుతు న్నారు. గుండెకి సంబంధించిన రోగులు వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలి శబ్దాలు విన్నప్పుడు గుండెకు ప్రమాదమే

ఈ మధ్యకాలంలో డీజే సాంగ్స్ వల్ల చాలామంది మృత్యువాత పడుతున్నారు దీనికి 50 డేస్ బెల్ శబ్దం విన్నప్పుడు గుండె బాగానే ఉంటుంది కానీ 50 కంటే ఎక్కువగా దేసి బెల్స్ సౌండ్ విన్నప్పుడు గుండె దడ పెరిగి అనేక సమస్యలకు దారితీసింది ఇటీవల ఆరోగ్య సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం సంవత్సరానికి 60 శాతం మంది గుండె జబ్బులతో బాధపడుతున్నారని సర్వేలు తెలిపాయి గుండె చెవి సంబంధిత వ్యాధులతో బాధపడేవారు వీలైనంత మటుకు డీజే సౌండ్లకు దూరంగా ఉ ండాలని తెలిపారు

# సెంట్రల్ నుంచి స్టేట్ పాలిటిక్స్..

(మొదటి పేజీ తరువాయి)

కేవలం పార్టీ నియమించిన ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలు, పరిశీలకులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ అధిష్టానం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సర్వేలు, తదితర అంశాలను క్రోడీకరించాకనే టికెట్ల కేటాయింపు ఉ ంటుందని చెబుతున్నారు. అందుకు ఢిల్లీలోని హైకమాండ్ సొంతంగా పరిస్థితులను మానిటరింగ్ చేస్తున్నది. అధికారంలోకి వచ్చేందుకు నేతలంతా సహకరించాల్సిందేనని, పార్టీ నాయకులు అధిష్టానం ఇప్పటికే సూచన చేసింది.

**గతంలో జరిగిన తప్పుడు నివేదికలతో అప్రమత్తం..?**

2014, 2018 రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో కొంత మంది ముఖ్య లీడర్లు హైకమాండ్‌కు తప్పుడు ఫీడ్ బ్యాక్ ఇచ్చారని ఢిల్లీ నేతలు ఇటీవల పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా టిక్కెట్ల పంపిణీలో రాష్ట్ర నేతలు సిఫారసు చేసిన అభ్యర్థులకు గతంలో జరిగిన ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ప్రజల సపోర్టు లేకున్నా.. పార్టీ తరపున టిక్కెట్ ఇవ్వాల్సి వచ్చిందని జాతీయ కాంగ్రెస్ పార్టీ లో చర్చ జరిగింది. సీడబ్ల్యూసీ సమావేశాల్లోనూ సోనియా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. దీంతో అలాంటి తప్పిదాలు లేకుండా ఢిల్లీ హైకమాండ్ అత్యంత జాగ్రత్తలతో అడుగులు వేయడం గమనార్హం. ఈ నెల 6న ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం ఉంటుందని, అందులో 60 నుంచి 70 సీట్ల వరకు ఫైనల్ చేసి ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## దాన ,ధర్మాల్లో ఆర్యవైశ్యులకు సాటి లేరు.. ఆర్యవైశ్య సత్రం లేని పుణ్యక్షేత్రం లేదు.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ సిటీ, అక్టోబర్ 1: దాన ..ధర్మాల్లో ఆర్యవైశ్యులకు సాటి ఎవరు లేరని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని.. ఆర్యవైశ్యులకు బిఆర్ఎస్ అండగా ఉందని అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కిషన్ గంజ్ లో ఆర్యవైశ్య సంఘం నూతన భవన ( బిగాల కృష్ణమూర్తి భవన్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ,జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనా రాయణ, మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రామ్ దయానంద్ గుప్తా , ఎంపీపీ గుంత మౌనిక , వెంకటేశం గుప్తా, వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ మంజుల గుప్తా, రేణిగుంట్ల గణేష్ గుప్తా, నిజామాబాద్ నగరం దండు నీతూ కిరణ్ మాజీఎమ్మెల్సీ విజీ గౌడ్ లు ముఖ్య అతిథిలు గా హాజరై నిజాంబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ .. ఎంతో ఆత్మీయత తో ఘనంగా స్వాగతం పలికిన ఆర్యవైశ్య ఆడబిడ్డలకు ధన్యవాదాలు తెలిపారు. కొండ కేంద్రం నుంచి అమ్మవారి పాదుకలు దర్శనం చేసుకోవడం నా అదృష్టమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. పూర్వం పుణ్యక్షే త్రాలకెళితే తినాలంటే తిండి దొరికే పరిస్థితి ఉండేది కాదు ఆలాంటిది ఏ క్షేత్రంలోనైనా ఆర్యవైశ్యులు సత్రాన్ని ఏర్పాటు చేసి.. రెండు పూటలా అన్నం దొరుకుతుందని భక్తులకు భరోసానిచ్చిన ఘనత ఆర్యవైశ్యులదేనని అభివ ర్ణించారు. దేశంలో ఆర్యవైశ్య సత్రం లేని పుణ్యక్షేత్రం లేదని నొక్కి చెప్పారు.మానవత దృ క్పథంతో తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ఆర్యవైశ్య నిరుపేద ఆడబిడ్డ పెళ్లిలకు బిఆర్ఎస్ కళ్యాణ లక్ష్మి ఇచ్చిఆదుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్య పట్టణ సంఘ భవన నిర్మాణానికి బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కోటిన్నర నిధులు ఇచ్చామని తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల సొంత డబ్బులతో లక్షల రూపాయలు ఇచ్చి గుణం ఉన్న గణేష్ అన్నగా నిలిచిపో యారని తెలిపారు. నిజాంబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

అంతకు ముందు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు, అతిథిలకు నిజాంబాద్ పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా స్వాగ తం పలికారు. అదే విధంగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మస్థలమైన పెను గొండ క్షేత్రం నుండి వాసవి శాంతి ధామ్ క్షేత్ర ప్రధాన అర్చకులు పురోహిత సామ్రాట్ అర్చక సార్వభౌమ శిష్టా శేషగిరి మణికంఠ శర్మ , వాచస్పతి వేలేటి గౌరీశంకర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. సుహాసినిలు సామూహిక కుంకుమార్చన లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో ముఖ్య అతిథులు ప్రత్యేక ప్రజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ వీరశేఖర్ గుప్తా , ప్రధాన కార్యదర్శి కసుబ సంపత్ కుమార్ గుప్తా,కోశాధికారి కాపర్తి వెంకటేష్ గుప్తా, పాల్టి రవికుమార్ గుప్తా, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కామారెడ్డి అభివృద్ధి కోసం సీఎం కెసిఆర్ పోటీ: రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు అనంతరం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఆయనను కామారెడ్డి నుండి పోటీ చేయాలని తాను స్వయంగా కోరడం జరిగిందని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ తరహాలలో కామారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి జరగనున్నట్లు చెప్పారు రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. వ్యవసాయానికి నిరంతరంగా 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని తెలిపారు. కులవృత్తుల సంక్షేమం కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. బిక్కనూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు మండల కేంద్రంలో గల పురాతన సిద్ధి రామేశ్వర ఆలయాన్ని రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి ,జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, పట్టణ సర్పంచి వేణు, సొసైటీ అధ్యక్షులు భూమయ్య, ఉపసర్పంచ్ నరేష్, ఎంపీటీసీ సభ్యులు చంద్రకళ రాములు ,సువర్ణ ప్రభాకర్, బాబు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామచంద్రం ,సిద్ధి రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి ,పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితంగానే హక్కులు

కృష్ణా ప్రతినిధి:'ఈ రోజు ఆర్థికంగా, సామాజికంగా ఉపాధ్యాయవర్గం ఈ స్థాయికి రావడానికి యుటిఎఫ్ జెండా కింద జరిగిన అనేక పోరాటాలు కారణం. ఇందంతా చూసి సంతోషించాలి. గర్వపడాలి. వాటిని గుర్తు చేసుకుంటూ సంబరాలు జరుపుకుంటున్నాం. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విధంగా యుటిఎఫ్‌ను తీర్చిదిద్దాలి' అని పలువురు వక్తలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) సర్ణోత్సవ ప్రారంభ వేడుకలు కృష్ణా జిల్లా కంకిపాడులోని ఆయానా కన్వెన్షన్ సెంటర్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయాచితంగా ఉపాధ్యాయులకు హక్కులు కల్పించలేదని, యుటిఎఫ్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా హక్కులు కల్పించబడ్డాయనే విషయాన్ని నేటి తరం ఉపాధ్యాయులు తెలుసుకోవాలని అన్నారు. రామిరెడ్డి, వెంకటస్వామి, మైనేని లాంటి గొప్ప నాయకత్వ బాటలో రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయ ఉద్యమం కోసం ఎందరో జీవితాలను త్యాగం చేశారని, సైద్ధాంతిక పునాది వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న సూత్రబద్ధమైన వైఖరి తర్వాత ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ యుటిఎఫ్ మరింత బలపడడానికి దోహదపడిందన్నారు. యుటిఎఫ్ ప్రత్యేకత కేవలం ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడడమే కాదని, ఒక సామాజిక స్పృహ, సామాజిక చైతన్యం కలిగి ఉండడమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా సంఘాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రముఖ సాహితీవేత్త తెలకపల్లి రవి మాట్లాడుతూ మాతృభాషలో ప్రాథమిక విద్య అభ్యసించినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదని పేర్కొన్నారు.

# జక్లైర్ - క్రిష్ణా నూతన రైల్వే మార్గాన్ని జాతికి అంకితం చేసిన నరేంద్ర మోదీ







హైదరాబాద్,ఈరోజు ప్రతినిధి: గౌరవనీయులైన ప్రధాని మంత్రి శ్రీనరేంద్ర మోదీ, ఈరోజు అనగా అక్టోబరు 01 2023న మహబూబ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో జక్లైర్ - క్రిష్ణా ( మహబూబ్‌నగర్ - మునీరాబాద్‌లో భాగం ) మధ్య నూతన రైలు మార్గాన్ని జాతికి అంకితం చేశారు మరియు క్రిష్ణా రైల్వే స్టేషన్ నుండి కాచిగూడ వరకు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) మొట్ట మొదటి రైలు సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ గవర్నర్, తెలంగాణ రాష్ట్రం డా. తమిళిసై సౌందరరాజన్ బీ గౌరవనీయులైన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు గౌరవనీయులు, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ పాల్గొన్నారు. వీరితోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో 13,500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులలో రోడ్డు, రైలు, పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు ఉన్నత విద్య వంటి ముఖ్యమైన రంగాలు ఉన్నాయి .ఈ సంధర్భంలో శ్రీ నరేంద్ర మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పండుగల సీజన్ వచ్చిందని మరియు నవరాత్రి పూజ ప్రారంభానికి ముందు "నారీ శక్తి వందన్ అధినీయం" బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం శక్తి పూజ స్ఫూర్తిని నెలకొల్పిందని నొక్కి చెప్పారు. ఈ ప్రాంతంలో జీవితాన్ని మార్చే రైలు మరియు రోడ్డు అనుసంధాన ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన చేయడం పట్ల గౌరవనీయులైన ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి ఈ రాష్ట్రములో తయారయ్యే వస్తువులను ఓడరేవులకు తీసుకెళ్లేందుకు తెలంగాణ వంటి భూ-పరివేష్టిత రాష్ట్రానికి రైలు మరియు రోడ్డు అనుసంధానత ప్రాముఖ్యతను తెలియజేశారు. జక్లైర్ - క్రిష్ణా సెక్షన్ మధ్య నిర్మిస్తున్న రైల్వే లైన్ కూడా ఇక్కడి ప్రజలకు ఎంతో కీలకం కానుందని తెలిపారు . గౌరవనీయులైన ప్రధాన మంత్రి దేశంలోని అనేక కీలకమైన ఆర్థిక కారిడార్లు తెలంగాణ మీదుగా వెళ్తున్నాయని ఇవన్నీ రాష్ట్రాన్ని తూర్పు, పశ్చిమ తీరాలతో కలిపే మాధ్యమంగా మారనున్నాయని హైదరాబాద్ విశాఖపట్నం కారిడార్‌లోని సూర్యాపేట -ఖమ్మం సెక్షన్ కూడా ఇందుకు సహకరిచడంతోపాటు తూర్పు తీరానికి చేరుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. అంతేకాకుండా, పరిశ్రమలు మరియు వ్యాపారాల లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు .ప్రధాన మంత్రి తెలంగాణలోని పసుపు రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ పసుపు బోర్డు సరఫరా గొలుసుకు విలువ జోడింపుపై దృష్టి సారిస్తుందని రైతులకు మౌళిక సదుపాయాల మెరుగుదలకు సహాయం చేస్తుందని ఆయన నొక్కిచెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణతో పాటు దేశం మొత్తం పసుపు పండించే రైతులందరికీ ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఇంధనం మరియు ఇంధన భద్రత రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి పరిణామాల గురించి ప్రస్తావిస్తూ, పరిశ్రమలకే కాకుండా గృహావసరాలకు కూడా ప్రభుత్వం ఇంధనాన్ని భద్రపరిచిందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. 2014లో 14 కోట్లుగా ఉన్న ఎల్‌పీజీ సిలిండర్ల సంఖ్య 2023 నాటికి 32 కోట్లకు పెరిగిందని , ఇటీవల గ్యాస్ ధరలను తగ్గించడాన్ని కూడా ఆయన ఉదాహరణగా చెప్పారు. తెలంగాణలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడే కృష్ణపట్నం - హైదరాబాద్ మధ్య మల్టీప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా గౌరవనీయులైన కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందడుగు వేస్తోందన్నారు. మోడీ . గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం రైల్వేలు, రోడ్డు మార్గాలు, ఆరోగ్య రంగం ఇలా వివిధ రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించిందని, నేడు రూ. తెలంగాణలో 13,500 కోట్లతో ప్రారంభించడం జరిగిందని, ఇది మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల రహదారి మరియు రైలు అనుసంధాన్ని మెరుగుపరుస్తుందని చెప్పారు. ఇటీవల గౌరవనీయులైన ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించిన 34 వందేభారత్ రైళ్లలో 3 రైళ్లను తెలంగాణకు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు .గౌరవనీయులైన ప్రధాన మంత్రి '37 కి.మీల మేర రూ. 500 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన జక్లైర్ - క్రిష్ణా నూతన రైల్వే లైన్ ను జాతికి అంకితం చేశారు. ఈ నూతన రైలు మార్గ విభాగం నారాయణపేటలో జిల్లా ని నూతన ప్రాంతాలను మొదటిసారిగా రైల్వే మ్యాప్‌లోకి తీసుకువస్తుంది. హైదరాబాద్ ( కాచిగూడ ) - రాయచూర్ - హైదరాబాద్ ( కాచిగూడ ) మధ్య కొత్త రైలు సర్వీసు తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి , మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లాలను కర్ణాటకలోని రాయచూర్ జిల్లాతో కలుపుతుంది. ఈ సేవ మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల్లోని అనేక కొత్త ప్రాంతాలకు మొదటిసారిగా రైలు అనుసంధాన్ని అందిస్తుంది. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, కార్మికులు మరియు ప్రాంతంలోని స్థానిక చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుంది.

# అభివృద్ధి పనులలో ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్





నిర్మల్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: నర్సాపూర్ జి మండల్ చాక్ పెల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మానవతను చాటుకుంటున్నాడు వివరాల ప్రకారం గ్రామంలోని ఇటీవలే ప్రమాదానికి గురైన నరసయ్య అనే యువకునికి తలపై బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇటీవల కాలంలో గ్రామంలోని పలువురికి ప్రమాదవశాత్తు గాయాలైన వారుకి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషిస్తూనే పెద్ద మనసు చాటుకుంటున్నారు బూరుగుపల్లి గ్రామంలో సూర్యవంశీ క్రాంతి రావు అనే వ్యక్తికి ఒక్క లక్ష 50 వేల రూపాయలను అందించడంలో తన వంతు పాత్రను పోషించారు గ్రామపంచాయతీ ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలను మునుపెన్నడూ లేని విధంగా అత్యధికంగా నిర్మించారు ప్రతి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం జరిగిందని గ్రామంలోని పలువురు అభినందిస్తున్నారు గ్రామపంచాయతీ రైతు వేదిక ప్రకృతి వనం అత్యద్భుతంగా నిర్మించారు. సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి కాదనకుండా సహాయం చేస్తూనే ఒకవైపు మానవతాన్ని చాటుతూ మరోవైపు గ్రామ సర్పంచ్ గా తన వంతు బాధ్యతలను నెరవేరుస్తున్నారు.

**గ్రామ పంచాయతీ సిబ్బంది కుటుంబానికి ఆర్థిక సహాయం**

గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల గణేష్ శోభయాత్రలు మరణించిన వడ్లూరి లక్ష్మణ్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది.గ్రామపంచాయతీలో దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల కోసం నూతనంగా బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. గ్రామంలో ఎల్ఈడి బల్బ్ అస్తవ్యస్తంగా ఉన్న మురికి కాలువలను డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రజల మనసు దోచుకున్నారు.

గ్రామంలో ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తను తీసుకు వెళుతూ నిర్మించిన డంప్ యాడ్ లో ఎప్పటికప్పుడు పారవేస్తూ గ్రామం పరిశుభ్రంగా ఉంచడంలో తన వంతు పాత్రను పోషిస్తున్నారు.

**భక్తజనం కోసం హాల్ నిర్మాణం**

గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మహా శివుని ఆలయ పరిధిలో భక్తుల కోసం హాల్ ను నిర్మించడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలోనే కాకుండా తెలంగాణ సరిహద్దు మహారాష్ట్ర నుండి కూడా భక్తులు శివుని దర్శనం కోసం వస్తూ వెళ్తూ ఉంటారు వారి సౌకర్యార్థం హాల్ నిర్మించి భక్తుల బాధలను తొలగించడంలో ముందు నిలిచారు.

**అద్భుతంగా రైతు వేదిక**

గ్రామపంచాయతీ పరిధిలోని డో0గురుగాం గ్రామంలో రైతు వేదికను నిర్మించడంతో పలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఉన్న యువకులు రైతు వేదిక వద్ద వచ్చి తమ పంటను అమ్ముకునే విధంగా విశాలంగా ఉందని రైతు వేదిక తమ గ్రామంలో నిర్మించడం ఆనందంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. రైతు వేదిక ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని తీసుకువచ్చి గ్రామ రైతులు సమక్షంలో ప్రారంభించారు

**యువతకు ప్రోత్సాహం**

గ్రామంలో ఇటీవల త్రిబుల్ ఐటీ బాసర క్షేత్రంలో సీటు సంపాదించిన యువతులకు సన్మానించి ప్రోత్సహించడం జరిగింది. వారి కుటుంబానికి ఇంకా ఏదైనా సహాయ సహకారాలు అవసరమైతే తన వంతు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించడంతో తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్నానని ప్రజలకు సేవ చేయడంలో తనతో పాటు తన కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రజా సేవకు తమ కుటుంబం అంకితం అని ఎమ్మెల్యే సహాయ సహకారాలు తమ పార్టీ నాయకుల సహాయ సహకారాలతో గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.



## వార్తలుతీవ్ర చర్చనీయాంశంగా మారిన టీఎస్ ఐడీసీ చైర్మెన్ చారి పర్యటన..



నిర్మల్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: ముధోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి కార్యకలాపాలు జోరందుకున్న వేళ టీఎస్ ఐడీసీ చైర్మెన్ డా.వేణుగోపాల చారి బైంసా పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనికి తోడు అసమ్మతి వర్గం ప్రతినిధులతో స్థానిక విశ్రాంతి భవనంలో గంటకు పైగా ప్రత్యేకంగా బేటి అయ్యి మంతనాలు జరుపడం అంతట చర్చకు దారి తీసింది. ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఐడీసీ చైర్మెన్ డా. ఎస్. వేణుగోపాల చారిల మధ్య బేధాభిప్రాయాలున్నది బహిరంగ రహస్యమే. ఇదే సమయంలో అసమ్మతి వర్గం ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని బహిరంగంగా వ్యతిరేకించి అభ్యర్థిగా మార్చాలని పోరు బాట కొనసాగిస్తున్నారు. ఇలా ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో బహిరంగ విభేదాలున్న చారి, వ్యతిరేకిస్తున్న అసమ్మతి వర్గం తో మంతనాలు జరుపడం నియోజక వర్గ పరిధిలో దూమరం లేపుతోంది. బేటిలో బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ జాదవ్ రాజేష్ బాబు, సోలంకే బీంరావ్ పాటిల్, భోస్లే పండితరావ్ పాటిల్, సాంప్లీ రమేష్, రవీంధర్ రావ్ లు ఐడీసీ చైర్మెన్ చారితో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పనితీరుపై పలు ఆరోపణలు, విమర్శలు చేసినట్లుగా తెలిసింది. అభ్యర్థిగా ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని మార్చితేనే ప్రయోజనకరంగా ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లుగా తెలిసింది. విశ్రాంతి భవనంలో బేటి ముగిసిన అనంతరం ఎఎంసీ చైర్మెన్ జాదవ్ రాజేష్ బాబు ఐడీసీ చైర్మెన్ చారిని మార్కెట్ కమిటీకి తీసుకవెళ్లి ఘనంగా సన్మానించారు. ఐడీసీ చైర్మెన్ చారి, బీఆర్ఎస్ అసమ్మతి నేతల బేటి ఎటు వైపు దారితీస్తుందోననే రసవత్తర చర్చ ముధోల్ నియోజక వర్గ వ్యాప్తంగా జోరందుకుంది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



ఈరోజు ప్రతినిధి: వేమనపల్లి ప్రతినిధి :కేటీఆర్ విచ్చేసిన సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల నిమిత్తం చెన్నూర్ నియోజకవర్గానికి విచ్చేసిన గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారికి ఘన స్వాగతం పలికిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.

## భారీ బహిరంగ సభకు కుంటాల మండల జనసమీకరణ సన్నాహాలు...:రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్



నిర్మల్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: ఈనెల మూడవ తేదీన ఇందుర్ జిల్లాలో జరగబోయే భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ లి భారీ బహిరంగ సభను ఉద్దేశించి చేపట్టే జన సమీకరణలో భాగంగా అంబకంటి గ్రామంలో ముఖ్య కార్యకర్తల మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించి భారీ బహిరంగ సభ దిగ్విజయవంతం అయ్యేలా పలు ముఖ్య సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా భారీ బహిరంగ సభ విజయమంతమయ్యేలా ప్రతి ఒక్క కార్యకర్త మరియు ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో. అసిఫాబాద్ ప్రభరి అర్మోల్ల పోశం , కుంటాల ఎంపిపి గజ్జారాం ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి , రవి పాండే , నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ , జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ ముధోల్ కో కన్వీనర్ సుమన్ , కుంటాల మండల్ ప్రెసిడెంట్ నర్సయ్య భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ గంగాధర్ , వైస్ ఎంఎంపి నవీన్ , కల్లూరు సర్పంచ్ , పెంచికల్ పాడ్ సర్పంచ్ దిగంబర్ , బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితులున్నారు.

## మోడీ నిజామాబాద్ పర్యటనను విజయవంతం చేయాలి



దిల్వార్పూర్ ,న్యూస్ టుడే ఈరోజు ప్రతినిధి: దిల్వార్పూర్ మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి గారు, అయ్యన్న గారి భూమయ్య ,మండల నాయకులు శైలేశ్వర్ మరియు ఇతర బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ మోడీ గారు పసుపు బోర్డు ప్రకటించిన విషయం గుర్తుకు చేస్తూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పట్టణ, గ్రామీణ అభివృద్ధి పనులలో కేంద్ర ప్రభుత్వం ముఖ్యపాత్ర పోషిస్తుంది అని చెప్పడం జరిగింది. ఈనెల మూడున మోడీ గారు నిజామాబాద్ జిల్లాను పర్యటిస్తున్నారు కావున ఆ యొక్క పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది.

ఈరోజు

సంపాదకీయం

సోమవారం 02, అక్టోబరు 2023

## ఆదరణ, అన్వేషణ, కరుణ ఇదే హిందూమార్గం

జీవితం ఏమిటి? ఆనందం, అనురాగం, భయం కలగలిసిన ఒక మహాసాగరం గుండా ఈదుతూండడాన్నే జీవితంగా ఊహించుకోండి. మనం ఆ జలధిలో అందమైన, అయితే భీతిగొలిపే లోతుల్లో కలసి జీవిస్తున్నాం. అంతేనా? ఈ జీవనకడలి లోని అనేక శక్తిమంతమైన, నిరంతరమూ మారుతూ ఉండే ప్రవాహాల తాకిడిని తట్టుకుని బతికి ఉండేందుకు ప్రయత్నిస్తుంటాము. ఆ జీవ ప్రజ్వలిత ఉదధిలో ఆపేక్ష, బాంధవ్యం, అమితమైన సంతృప్తి ఉన్నాయి. అయితే అక్కడ భీతి కూడా ఉన్నది. మరణ భీతి, ఆకలి భయం, బతికిన క్షణాలను కోల్పోయినప్పుడు ఆవహించే ఆందోళన తో పాటు, ఆపద విరుచుకుపడుతుందనే చింత, ప్రాముఖ్యం, ప్రయోజకత్వం లేని మనుగడ కొనసాగించవలసివస్తుందనే వేదన, వైఫల్య వ్యాకులత ఈ జీవన సాగరంలో ఉన్నాయి. భువనమోహనమైన ఆ జీవన సంద్రం ద్వారా మన సమష్టి యాత్రే జీవితం. మనమందరమూ కలసికట్టుగా ఈ భవసాగరాన్ని దాటుతున్నాం. అది ఎంత రమణీయమైనదో అంత భయంకరమైనది. జీవితం అని మనం పిలిచే ఈ మహాసాగరాన్ని అధిగమించి నిలిచిన వారు ఎవరూ లేరు. ఇక ముందు ఎప్పటికీ ఎవరు ఉండబోరు.తన సొంత భయాన్ని జయించేందుకు ఒక మనిషి సాహసిస్తారు. ఆ కారణంగా ఆ మనిషి జీవన మహాసాగరాన్ని సత్యసంధతతో అవలోకించవచ్చు. ఇదిగో, ఇటువంటి సత్యనిరతిని పాటించే వ్యక్తే హిందువు. హిందూధర్మాన్ని ఒక సాంస్కృతిక ప్రమాణాల సముదాయంగా పిలవడం ఆ ధార్మికతను అపార్థం చేసుకోవడమే. ఒక ధర్మాన్ని తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు జరిగేదేమిటి? నిర్దిష్ట దేశప్రజలతో లేదా భౌగోళిక ప్రదేశంతో మాత్రమే కలిపివేయడం కాదూ? హిందూధర్మాన్ని అలా చేయడమంటే ? దాని విశాలత్వాన్ని పరిమితం చేయడమే అవుతుంది. మన భయాలతో మన సంబంధాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నామో, వాటి నుంచి ఎలా ఉపశమనం పొందుతున్నామో అనేదే హిందూ ధర్మం. సత్యాన్ని సమగ్రంగా గ్రహించే దిశగా అదొక మార్గం. ఆ సత్యాన్వేషణా పథం ఏ ఒక్కరి సొంతం కాదు. అదొక తెరిచి ఉన్న విశాల మార్గం. అందరూ ప్రవేశించదగినది. ఆ బాటలో నడవాలని అభిలషించే ఎవరినైనా అది అరమరికలు లేకుండా స్వాగతిస్తుంది. ఆ మార్గాన్ని ఎవరైనా ఎంపిక చేసుకోవచ్చు. ఎవరైనా ఆ సత్యాన్వేషణ రీతిని అనుసరించవచ్చు.ఆత్మావలోకనం ఒక హిందువు స్వతస్సిద్ధ స్వభావం. జీవన మహాసాగరంలోని ప్రతీ ఒక్కరికీ మమకారం పంచుతారు. తోటి జీవిని కరుణ, గౌరవంతో చూస్తారు. ఎందుకంటే మనమందరమూ సరిగ్గా ఒకే జలధిలో ఈదుతున్నామని, అందులోనే మునకలు వేస్తున్నామనే సత్యాన్ని హిందువులు బాగా అర్థం చేసుకున్నారు. తన చుట్టూ ఉన్న, ఈదేందుకు సతమతమవుతున్న సకల జీవులనూ సమాదరిస్తారు. ఈదేందుకు సతమతమవుతున్న వారికి తోడ్పడుతారు. స్నేహహస్తాన్ని చాచుతారు. విపత్కర ఘడియల్లో ఆదుకునేందుకు ఆపన్న హస్తం అందిస్తారు. అత్యంత ప్రశాంత వ్యాకులత, అత్యంత నిశ్శబ్ద ఆర్తనాదం పట్ల కూడా హిందువు అప్రమత్తతతో ఉంటారు. ఇతరులను, ముఖ్యంగా బలహీనులను రక్షించేందుకు సంకల్పించడం, కార్యాచరణకు పూనుకోవడాన్నే తన ధర్మంగా చెబుతారు. సత్యం, అహింస అనే ఆదర్శాల ద్వారా ప్రపంచపు అగోచర బాధలు, వ్యధలను సహానుభూతితో పట్టించుకుని, వాటిని రూపుమాపేందుకు సంకల్పం వహించడమే హిందూ ధర్మ అనుష్ఠానం.తన సొంత భయాలను లోతుగా దర్శించే ధైర్యం, వాటిని అంగీకరించి, ఆదరంతో స్వీకరించగల తెగువ ఒక హిందువుకు ఉంటాయి. తన భయాన్ని ఒక శత్రువుగా అతను/ఆమె చూడరు. పైగా జీవిత పర్యంతం తనకు దారి చూపుతూ తోడు వచ్చే ఆత్మీయ మిత్రుడుగా తన భయాన్ని మార్చుకోగలుగుతారు. హిందువులు భయపీడితులు కాదు. భయం తనను వశపరచుకోవడాన్ని ఒక హిందువు ఎప్పటికీ అనుమతించరు. ఆగ్రహావేశాలను వెల్లువెత్తించేందుకు, పగ ప్రతీకారాలను ప్రజ్వలింపచేసేందుకు, హింసాత్మకంగా చెలరేగేందుకు తనను ఒక సాధనంగా వాడుకునేలా తనలోని భయాన్ని రెచ్చగొట్టేందుకు ఏ హిందువూ సంకల్పించరు.ఏ జ్ఞానమైనా జీవన మహాసాగరం నుంచే అంకురిస్తుందని ఒక హిందువుకు బాగా తెలుసు. ఆ ఎరుక కేవలం తన ఒక్కరి సంపత్తి మాత్రమే కాదు. జీవన ప్రవాహాల్లో అన్నీ నిరంతరం మారుతూ ఉంటాయని, ఏదీ స్థిరంగా ఉండదని, మార్పే జీవనసత్యమని హిందూధర్మ అనుయాయి ఎవరైనా ప్రగాఢంగా విశ్వసిస్తారు. బహురూపాలుగా ఉన్న సత్యాన్ని సమగ్రంగా దర్శించాలన్న, వాటి విశిష్టతను అవగతం చేసుకోవాలన్న ఆసక్తి హిందువుకు జన్మతహ సిద్ధించిన గుణ విశేషం. ఈ విశిష్టతే, స్వేచ్ఛాయుత అన్వేషణ, అవగాహనలకు విముఖం కాకుండా మనసును సదా చింతనా శీలంగా ఉంచుతుంది. ఒక హిందువు వినయశీలి. ఇతరులు చెప్పేదాన్ని శ్రద్ధగా ఆలకించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటారు. జీవన మహాసాగరంలో ఈదుతున్న ఏ జీవి నుంచి అయినా నేర్చుకునేందుకు అతను/ఆమె సంకోచించరు. సమస్త జీవులనూ హిందువు ప్రేమిస్తారు. ఆ జీవులలో ప్రతీ ఒక్కటీ జీవనమహాసాగరంలో ప్రయాణించేందుకు, పరిణామాలను అర్థం చేసుకునేందుకు తమ సొంతమార్గాన్ని ఎంపిక చేసుకోవడాన్ని అంగీకరిస్తారు. సకల సత్యాన్వేషణ మార్గాలనూ తమ సొంత బాటగా అభిమానిస్తారు, గౌరవిస్తారు, అంగీకరిస్తారు.

# కెనడా-భారత్ వివాదం, వైరుధ్యాల సంక్లిష్టత








వచ్చే ఎన్నికల రాజకీయాలలో మోడీ తలమునకలవుతున్నట్టే ట్రూడో మరింత తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారు. లిబరల్ పార్టీ నాయకుడైన ట్రూడో అసంతృప్తికి ఎదురీదుతున్నారు. తను అధికారంలో కొనసాగాలంటే ఖలిస్తానీ అనుకూలమైన 'న్యూ డెమోక్రటిక్ పార్టీ' మద్దతు తప్పనిసరి. ఖలిస్తానీ మద్దతుదారులను బుజ్జగించడానికి ఒక దారి మళ్లింపు ఎత్తుగడ అవసరమైంద ంటున్నారు. ఏదో విధంగా పట్టు చూపించుకోకపోతే తనను తప్పించి మరొకరిని ప్రధాని అభ్యర్థిని చేస్తారనేది ఆయన భయం. అందుకే భారత్‌తో సంబంధాలు దెబ్బ తింటాయని తెలిసీ ఈ రాజకీయ నాటకం నడిపిస్తున్నారని విమర్శకుల మాట. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో దేశంలో పెరిగిన విద్వేషాల సెగ ఇప్పుడు విదేశాలకూ తాకుతున్నదా? విశ్వగురు బిరుదుతో ఊరేగుతా మనుకుంటే వివాదాలు కూడా విశ్వవ్యాపితమవుతున్నాయా? అధీకృత దేశభక్తి జపం, దేశంలోనే గాక దేశం బయిట కూడా మోడీ మోత మోగించి ఆ గొప్పలతో ఓట్లు కొల్లగొట్టాలనే ఎత్తుగడ బెడిసికొడుతుందా? గత కొద్ది కాలంగా భారత్-కెనడాల మధ్య సాగుతున్న రాజకీయ దౌత్య వివాదం మరింత ప్రజ్వరిల్లడం ఆ కోణంలో చాలా ఆందోళనకరం అవుతున్నది. పాకిస్తాన్‌ను మినహాయిస్తే మరే దేశంతోనూ ఈ తరహా సమస్యలో మన దేశం చిక్కుకున్న దాఖలాలు లేవు. అలా అని మనకు విదేశాంగ విధానంలో సమస్యలు, సవాళ్లు లేనేలేవని కాదు. నిజానికి అమెరికా వత్తాసుగల పాకిస్తాన్ సాగించిన చొరబాట్లు ఎప్పుడూ వున్నాయి. అయితే వాటి తీరు వేరు. తమ దేశంలో ఖలిస్తానీ వాది 'ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్' నాయకుడు హరదీప్ సింగ్ నిజ్జర్‌ను భారతీయ నిఘా అధికారులే చొరబడి హత్య చేశారనేందుకు బలమైన సాక్ష్యాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర స్థాయిలో ముందుకు తెచ్చిన ప్రస్తుత ఆరోపణ వాటన్నిటికీ మించింది. మొన్న జరిగిన జి-20 సమావేశాల సందర్భంలోనూ ఐక్యరాజ్య సమితి వేదిక మీద కూడా కెనడా ఈ ఆరోపణ రికార్డు వినిపిస్తూనే వుంది. కెనడాకు అమెరికా బాహాటంగానే మద్దతు పలికింది. పంచనేత్రాలు (ఫైవ్‌ఐ)గా చెప్పబడే కెనడా, అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల నిఘా సంస్థలు ఇందుకు గొంతు కలుపుతున్నాయి. అంటే ఇది నెమ్మదిగా మన దేశంపై ఒక ఉమ్మడి ఫిర్యాదుగా మారుతున్నదన్న మాట. వీటిని సకాలంలో సజావుగా పరిష్కరించుకోవలసిన బాధ్యత మన దేశంపై వుంది. లేకపోతే కెనడా భారత్ సంబంధాలకే గాక ఇతర దేశాలతో మన సంబంధాలకూ విఘాతం కలగొచ్చు. శాంతి కాముక దేశంగా మనకున్న ప్రతిష్ట దెబ్బ తినవచ్చు.

### విచ్ఛిన్న ఉద్యమ విషాద ఫలితాలు

1980లలో భారత దేశంలో ఖలిస్తానీ ఉగ్రవాదం ప్రమాదకరంగా పెరిగిన సంగతి మర్చిపోలేము. ఈ దేశంలో కన్నా ముందు దాని ఛాయలు కెనడా లోనే ప్రత్యక్షమైనాయి. ఇండియా తర్వాత సిక్కులు అధిక సంఖ్యలో వుండేది కెనడా లోనే. ఆ దేశ జనాభాలో దాదాపు 1.8 శాతం సిక్కులున్నారు. ప్రస్తుత ట్రూడో మంత్రివర్గంలోనే నలుగురు సిక్కులున్నారు. జగ్‌జిత్ సింగ్ చౌహాన్ అనే ఆయన అక్కడ నుంచి విచ్ఛిన్నకర సందేశాలు పంపుతుండేవాడు. నిజానికి ఆ సమయంలో ఈశాన్య భారతంలోనే విచ్ఛిన్న శక్తులకు అమెరికా కూటమి ప్రోద్బలముండేది, నెమ్మదిగా ఆ వన్నాగాలు ఫలించి పంజాబ్ అగ్నిగుండమైంది. దేశమే అల్లాడిపోయింది. వేల మంది ఉగ్రవాదానికి బలికావడం, బింద్రన్‌వాలా స్వర్ణ దేవాలయంలో తిష్ట వేయడంతో ఆపరేషన్ బ్లూ స్టార్, దాని పర్యవసానంగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య వంటి తీవ్ర పరిణామాలు చూశాము. పంజాబ్ ముఖ్యమంత్రి దర్బారా సింగ్ కూడా ఉగ్రవాదులకు బలైపోయారు. తల్వీందర్ సింగ్ పర్మార్ అనే ఉగ్రవాదిని అప్పగించాలని ఇండియా ఎంత కోరినా కెనడా పెడచెవిని పెట్టింది. 1985లో కనిష్క విమానం పేల్చి వేసి 329 మంది మృతికి కారణమైన కుట్రదారుడుగా అతని పేరు బయిటకు వచ్చింది. ఉత్తరోత్తరా పంజాబ్‌లో పరిస్థితి కొంత అదుపులోకి వచ్చినా విదేశీ నేలపైన మాత్రం అవి ఏదో రూపంలో కొనసాగుతూనే వున్నాయి. ఈ నలభై ఏళ్లలో ప్రపంచం చాలా ఒడిదుడుకులు చూసింది. మితవాద శక్తులు అభివృద్ధి నిరోధక ధోరణులు ప్రాబల్యం పెంచుకున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోనూ హిందూత్వ పేరిట మతతత్వ ధోరణులు ప్రబలుతున్న పరిస్థితి. ఈ దేశంలోనే హిందూ రాష్ట్రమంటుంటే మేం ఎందుకు ఖలిస్తాన్ అడగొద్దని కెనడాలో ఈ శక్తులు మళ్లీ తలెత్తడం వాస్తవమే. నిజానికి ఆ దేశంలోనే గాక పైన చెప్పిన అయిదు దేశాల్లో కూడా రకరకాలైన భారత వ్యతిరేక శక్తులు గతంలో వలెనే ఇప్పుడు కూడా ప్రచారాలు, కార్యకలాపాలు సాగిస్తుంటే ఆ దేశాల పాలకులు యథేచ్ఛగా సాగనిస్తున్నారు. మరోవైపున దేశంలో మత రాజకీయాలకు తోడు మోడీ భజన పెంచుకోవడానికి హిందూత్వ ముద్రతో విదేశాల్లోనూ ప్రచారాలు చేసిన నేపథ్యం బిజెపిది. టెర్రరిజంపై పోరాటం పేరిట అమెరికాకు ఉపగ్రహంగా మారింది. వైట్‌హౌస్‌లో దీపావళి చేశారని, యోగా దినోత్సవం ఐరాస నిర్వహించిందనీ అన్నిటినీ ఆ దిశలోనే చూపించే ప్రయత్నం పెద్ద ఎత్తున జరిగింది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ వున్నప్పుడు ఇది పరాకాష్టకు చేరడం చూశాం. ఇలా మోడీ సర్కారును తమతో తిప్పుకుంటూనే పాశ్చాత్య దేశాలు అక్కడున్న వివిధ రకాల విచ్ఛిన్న శక్తులను స్వప్రయోజనాలకు ఉపయోగించాయి. ఎందుకంటే వర్ధమాన దేశాలు సుస్థిరంగా వుండటం వాటి ప్రయోజనాలకే విరుద్ధం.

### కెనడాలో ఉగ్రవాద కార్యకలపాలు

జి-7 ఆర్థిక కూటమిలో కెనడా ఒక కీలక భాగస్వామ్య దేశం. అమెరికాలా ప్రత్యక్షంగా ప్రపంచ రాజకీయాలలో ముఖ్య పాత్రలో కనిపించకపోయినా పెట్టుబడిదారీ కూటమిలో దానికి బలమైన స్థానమే వుంది. ఇండియాతో వ్యాపార సంబంధాలు పాటించే దేశాలలో కెనడాది పదో స్థానం. దేశంలో పెట్టుబడులు పెట్టిన విదేశాలలో 4500 కోట్ల డాలర్లతో దానికి నాలుగో స్థానం. భారతీయులు కెనడాలో పెద్ద సంఖ్యలోనే వున్నారు. సిక్కులు ప్రధానంగా వున్నా మళయాలీలు, తెలుగువారు కూడా తక్కువ కాదు. ఆ దేశ రాజకీయ ఫలితాలను కూడా వీరు ప్రభావితం చేయగలరు. బిజెపి గద్దెక్కిన తర్వాతనే వారు మళ్లీ సిక్కులకు స్వంత దేశంగా ఖలిస్తాన్ కావాలనే పాట ఎత్తుకున్నారు. అంతటితో ఆగక అక్కడున్న హిందువులు కెనడా వదలిపోవాలని బెదిరించడం ప్రారంభించారు. అమెరికా లోని ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నున్ ఇందుకు నాయకత్వం వహించాడు. అమెరికా, కెనడా ఇరు దేశాల పౌరసత్వం గల పన్నున్ వాస్తవానికి సిఐఎ ఏజంటనే సందేహాలున్నాయి. పంజాబ్ లోని అతని ఆస్తులను ప్రభుత్వం స్వాధీనపర్చుకుంది. ఖలిస్తానీల చర్యల వల్ల పెరుగుతున్న ఉద్రిక్తతలను అదుపు చేయాలనీ, ఆ శక్తులకు అవకాశమివ్వవద్దనీ ఎంత కోరినా కెనడా అలసత్వమే ప్రదర్శించింది. ముఖ్యంగా నిజ్జర్ నాయకత్వంలోని 'ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్' అనే సంస్థ అనేక ఉగ్రవాద చర్యలకు పాల్పడింది. తనను అప్పగించాలని ఇండియా ఎప్పటినుంచో కోరుతూ వచ్చింది. కెనడా ప్రభుత్వానికి ఆధారాలు సమర్పించింది. అయినా ప్రయోజనం లేకపోగా వారికి వత్తాసు లభించింది. ఈ నేపథ్యంలోనే మొన్న జులైలో వాంకోవర్ సమీపంలో సర్రే అనే చోట గల గురుద్వారా దగ్గర నిజ్జర్ హత్యకు గురైనాడు.

దీనిపై దర్యాప్తు జరిపి దోషులను శిక్షించడం మానేసి కెనడా ఇందులో భారత దేశ హస్తం వుందని ఆరోపణలు చేస్తున్నది. రహస్య గూఢచారి సంస్థ 'రా' ఏజంట్లు పాల్గొన్నారని అంటోంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు జి-20 సందర్భంలో ప్రధాని మోడీకి అప్పగించినా ఫలితం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపున భారత్ విదేశాలలో చొరబడి హత్యలు చేయించే పద్ధతి తమకు లేదని ఖండించింది. కెనడా ప్రధాని ట్రూడో చెబుతున్నది తమ దేశ విధానంతో పొసగదని విదేశాంగ మంత్రి జైశంకర్ తాజాగా అమెరికాలో వివరించారు. సరైన సాక్ష్యాధారాలు అందిస్తే పరిశీలిస్తామన్నారు. కాని కెనడా చెప్పే విషయం సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ కూడా గట్టిగా కోరారు. ఇంత బాధ్యతాయుతంగా ఫిర్యాదు చేస్తుంటే ఆ స్థాయిలో స్పందన వుండాలని అమెరికా అంటుంది. 28వ తేదీన జైశంకర్ బ్లింకెన్‌తో చర్చలు జరిపారు కూడా. 1980ల నుంచి కెనడా ఖలిస్తానీ వాదుల కార్యకలాపాలకు స్థానం కల్పిస్తున్నదని ఆయన మరోసారి ఆరోపించారు, నేరపూరిత శక్తులు, మానవ రవాణా, విచ్ఛిన్న ముఠాల కలయికగా కెనడా మారిపోయిందని విమర్శించారు. ఆఖరుకు భారత రాయబార వర్గాలకు కూడా కెనడాలో రక్షణ లేకుండా పోయిందన్నారు. మొత్తంపైన కెనడా ఫిర్యాదును భారతదేశం పూర్తిగా తోసిపుచ్చడమేగాక ప్రత్యారోపణలు చేస్తున్నదన్నమాట. ఆ విధంగా ఇరు దేశాల సంబంధాలు వేగంగా దిగజారాయి.

### అంతర్గత రాజకీయ కోణాలు

జి-20 సమావేశాల సందర్భంలోనూ మోడీ, ట్రూడో పది నిముషాలు మాత్రమే అది కూడా ఏదో వేరే సందర్భంలో మాట్లాడుకున్నారు. మరోవంక 14 దేశాలతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోడీ ఆయనను కలవలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆ వెంటనే కెనడా భారత రాయబార కార్యాలయంలో ఒకరిని బహిష్కరించడం, ఢిల్లీలో కెనడా రాయబార సిబ్బందిని వెనక్కు పంపడం వెంటవెంటనే జరిగిపోయాయి. వాణిజ్య చర్చలను కూడా కెనడా నిలిపేసింది. ఇక ఇండియా కెనడా వారికి వీసాలను ఆపేసింది. ఐరాస వేదికపై కెనడా ధోరణిని ఖండిస్తూ మంత్రి జైశంకర్ ఉగ్రవాదంపై పోరాటం తమ ఇష్టాలను బట్టి మారిపోకూడదని అంటే ఇతర దేశాల్లో తల దూర్చే ధోరణి ప్రజాస్వామ్యం కాదని ఆ దేశం ఎదురు ఆరోపించింది. ఈ ఊపులోనే చైనాతో కెనడాకు నిగూఢ సంబంధాలు వున్నాయనే ఆరోపణ కూడా భారత వైఖరికి కారణమంటున్నారు. ఈ విధంగా కెనడాకు గట్టి పాఠం నేర్పాలనే మోడీ వైఖరి సరైందని కొందరు కీర్తిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మరో పుల్వామాలా మరో సర్జికల్ స్ట్రయిక్‌గా దీన్ని ఉపయోగిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో కెనడాకు మద్దతుగా పాకిస్తాన్ మాట్లాడటం కూడా ఈ శక్తులకు ఊతమిస్తున్నది. మొత్తంపైన అనేక కోణాల్లో చూసినపుడు ఈ దౌత్య సంఘర్షణ వెనక బలమైన అంతర్జాతీయ కారణాలు కనిపిస్తాయి. వచ్చే ఎన్నికల రాజకీయాలలో మోడీ తలమునకలవుతున్నట్టే ట్రూడో మరింత తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారు. లిబరల్ పార్టీ నాయకుడైన ట్రూడో అసంతృప్తికి ఎదురీదుతున్నారు. తను అధికారంలో కొనసాగాలంటే ఖలిస్తానీ అనుకూలమైన 'న్యూ డెమోక్రటిక్ పార్టీ' మద్దతు తప్పనిసరి. ఖలిస్తానీ మద్దతుదారులను బుజ్జగించడానికి ఒక దారి మళ్లింపు ఎత్తుగడ అవసరమైందంటున్నారు. ఏదో విధంగా పట్టు చూపించుకోకపోతే తనను తప్పించి మరొకరిని ప్రధాని అభ్యర్థిని చేస్తారనేది ఆయన భయం. అందుకే భారత్‌తో సంబంధాలు దెబ్బ తింటాయని తెలిసీ ఈ రాజకీయ నాటకం నడిపిస్తున్నారని విమర్శకుల మాట. తనతో పాటు మిగిలిన నాలుగు దేశాలను కూడా ఆయన ఒత్తిడి చేస్తున్నారట. ఫలితమే అమెరికా కూడా వంత పాడటం. అమెరికాలోనూ ఎన్నికలు రానున్నాయి. ఇండియా ఎన్నికల ముంగిట్లో వుంది. కెనడా ఇచ్చింది దర్యాప్తుకు ఉపయోగపడే అంశం తప్ప ఖచ్చితమైన సాక్ష్యం కాదని, ఇప్పటికీ దర్యాప్తు పూర్తి చేసింది లేదని ఇండియా వాదన. బలం లేకుంటే ఆ దేశం ఇంత దూరం తెస్తుందా అనేది వారిని బలపర్చే దేశాల వాదన, ఏ విధంగా చూసినా ఇప్పుడు సమగ్రమైన దర్యాప్తు చేయడం ఒక్కటే పరిష్కారం. భారతదేశం కూడా అందుకు సహకరించి దౌత్య సంబంధాలు దెబ్బ తినకుండా చూడాలనేది నిపుణుల అభిప్రాయం. ట్రూడో లేదా మోడీ ఎవరి ప్రయోజనాల కోసమైనా ప్రతిష్ట కోసమైనా దీన్ని సాగదీయడం శ్రేయస్కరం కాదు. అలాగే మన విదేశీ మోత, విశ్వగురు భజన కూడా తగ్గించుకుని దేశ ప్రయోజనాలను, శాంతిని కాపాడుకోవడం అవసరం. గతంలో మైన్మార్, శ్రీలంక, నేపాల్, బర్మా వంటి దేశాలతో సంబంధాలలో దూకుడు ఎలాంటి పరిణామాలకు కారణమైందో మర్చిపోతే కష్టం.

# ఇప్పుడూ జమిలీ లేనట్టే..!




వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు అందరూ రెడీ అయిపోయారు. కానీ కేంద్రం మాత్రం వెనుకడుగు వేసింది. ఇప్పుడల్లా సాధ్యం కాదని లా కమిషన్ నివేదిక సిద్ధం చేసినట్లుగా ప్రకటించేసింది. ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టమే అని రామ్ నాథ్ కోవింద్ కమిటీకి నివేదిక సమర్పించే అవకాశం ఉందని చెబుతున్నారు. జమిలి ఎన్నికలపై రిపోర్ట్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. ఒకే దేశం, ఒకే ఎన్నిక పై లా కమిషన్ సెప్టెంబర్ 27న సమావేశమైంది. లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రీతూరాజ్ ఆవస్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ సమావేశంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఈ కమిటీ చర్చిస్తోంది. ఈ కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే కేంద్రం తదుపరి కార్యాచరణ ఉండనుంది. అయితే ఈ కమిటీకి కాలపరిమితిలేదు. అందుకే ఎప్పుడు నివేదిక ఇస్తుందో స్పష్టత లేదు. అసెంబ్లీ, పంచాయతీలు, మున్సిపాలిటీలు, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం సాధ్యమవుతుందా లేదా ఈ కమిటీ నిర్ణయించనుంది. ఈ కమిటీకి లా కమిషన్ చేసే సిఫార్సులు కీలకం కానున్నాయి. ఏకకాల ఎన్నికలపై లా కమిషన్ నివేదిక 2024 ఎన్నికలలోపు వెలువడుతుందని భావిస్తున్నారు. భారతదేశంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను ఒకే చేసేందుకు లా కమిషన్ రాజ్యాంగ సవరణలను సూచించనుంది. 2024 ఎన్నికలకు ముందు ఒకే దేశం, ఒకే ఎన్నికలను తీసుకురావడం సాధ్యం కాదని కమిషన్ అంటోంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై సూచనలను పొందుపరిచేందుకు ఓ రిపోర్ట్‌ను తీసుకురావాలి. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై లా కమిషన్ నివేదిక ప్రత్యేకంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినది. అన్ని స్థాయిల ఎన్నికలు ఒకే సారి నిర్వహించాలంటే లెక్కలేనన్ని సమస్యలు ఉన్నాయి. వాటికి పరిష్కారాలు చూపడం అంత తేలిక కాదన్న వాదన వినిపిస్తోంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై లా కమిషన్ ఇలా చెప్పింది.. "వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై నివేదికను ఖరారు చేయడానికి సంబంధించి సంప్రదింపుల కోసం మరికొన్ని సమావేశాలు అవసరం. కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రక్రియను సులభతరం చేస్తాయని తాము నమ్ముతున్నాము.." అంది. "వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి, ప్రజలు తమ నాయకులను మరింత తెలివిగా ఎన్నుకుంటారు. ఎందుకంటే ఎన్నికలు తగినంత సమయం తర్వాత జరుగుతాయి. అందువల్ల ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు వేయరు.. బదులుగా, మేము దీన్ని మరింత అవగాహనతో చేస్తాము లోక్‌సభ, అన్ని అసెంబ్లీలు, స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలకు కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అంశాలపై చర్చించేందుకు మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 2న ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి, కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాష్ ఉన్నారు. కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి. అయితే ఈ కమిటీలో చేరేందుకు అధిర్ రంజన్ చౌదరి నిరాకరించారు. ఈ కమిటీ తొలి సమావేశం సెప్టెంబర్ 23న జరిగింది. ఈ సమావేశంలో ఇతర పార్టీల అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించారు. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై సూచనలు చేసేందుకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలు, ఇతర గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలను ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించింది. ఏదైనా ఒక్క సారే ఎన్నికలు పెట్టగలరు కానీ.. తర్వాత మళ్లీ.. మధ్యలో ఎన్నికలు పెట్టాల్సిన పరిస్థితి వస్తుందని.. భారత ప్రజాస్వామ్యంలో ఉపఎన్నికలు? మధ్యంతర ఎన్నికలు.. ప్రభుత్వాలు కూలిపోవడం వంటివి కామన్ అని చెబుతున్నారు. అందుకే జమిలీ ఎన్నికలపై బీజేపీ మరోసారి గెలిస్తే కొత్త ప్రయోగాలు చేసే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో కమలం ఎందుకిలా...?

హైదరాబాద్, అక్టోబర్ 01 :భారతీయ జనతా పార్టీ అంతరంగం అంతుచిక్కడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి వైఖరి సొంత పార్టీ శ్రేణులను విస్మయ పరుస్తోంది. తెలంగాణలో దూకుడుగా ఉన్న బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈటెల రాజేందర్ కు సైతం కీలక పదవి ఇచ్చారు. ఎన్నికల సమీపించే కొద్దీ పార్టీ పరిస్థితి తీసికట్టుగా మారుతోంది. ఇక ఏపీలోనూ అదే పరిస్థితి. అదే కన్ఫ్యూజన్. రెండు చోట్ల అధికార పార్టీతో లోపయికారీ ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తోంది. తెలంగాణలో బండి సంజయ్ మార్పు తర్వాత అద్భుతాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. అధికార బి ఆర్ ఎస్, విపక్ష కాంగ్రెస్ నుంచి బడా నేతలు క్యూ కడతారని ప్రచారం చేసుకున్నారు. కానీ మూడు నెలలు అవుతున్నా ఒక్కడంటే ఒక్క పెద్ద నేత సైతం చేరలేదు. గ్రౌండ్ లెవెల్ లో ఇతర పార్టీలో అవకాశం దక్కని వారు మాత్రమే బిజెపిలోకి వస్తున్నారు. అన్నింటికీ మించి బిజెపి నుంచి కీలక నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కనీసం తెలంగాణలో రెండో స్థానం వస్తాది అనుకున్నారు.. కానీ కనీసం మూడో ప్లేస్ లో ఎక్కడ ఉంటుందో తెలియని స్థితిలో బిజెపి ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ఎన్నికల కోసం ఓ జంబో కమిటీని ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన బిజెపి కీలక నాయకులు, కేంద్ర మంత్రులతో బిజెపి హై కమాండ్ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఎన్నికల్లో అనుసరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, ఎలక్షన్ క్యాంపెయిన్ వంటి వాటిపై ఈ కమిటీ దృష్టి పెట్టనుంది. ఏపీ నుంచి బిజెపి మాజీ అధ్యక్షుడు సోమ వీర్రాజుకు ఈ కమిటీలో స్థానం దక్కడం విశేషం. అటు కర్ణాటక, తమిళనాడు, గోవాల నుంచి బిజెపి నాయకులకు ఈ కమిటీలో స్థానం దక్కింది. తెలంగాణ ఎన్నికల కమిటీలు ఇతర రాష్ట్రాల నాయకులకు చోటు ఇవ్వడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. తెలంగాణ బిజెపి అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ ని తప్పించారు. ఆయన హయాంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బలోపేతం అయిందని ఒక టాక్ ఉండేది. వచ్చే ఎన్నికల్లో అధికారానికి వచ్చే అవకాశం ఉందని.. లేకుంటే ప్రధాన ప్రతి పక్ష స్థానం అయినా దక్కే ఛాన్స్ ఉందని టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా బండి సంజయ్ ను తప్పించి జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఏపీ అధ్యక్షుడుగా ఉన్న సోము వీర్రాజును తప్పించారు. ఆయనకు మాత్రం మొండి చేయి చూపారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల కమిటీలో సోము వీర్రాజుకు తీసుకున్నారు. బండి సంజయ్ ను ఎలా వినియోగించుకుంటారో తెలియడం లేదు. ఈ తరుణంలో తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక తప్పిదానికి పాల్పడుతొందని విశ్లేషణలు వెలువడుతున్నాయి

# మదర్ డైరీలో వివాదాలు

నల్గొండ, అక్టోబర్ 01 :నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం మదర్ డైరీలో వివాదాలు రచ్చకెక్కాయి. డైరెక్టర్ల పదవుల కోసం ఎమ్మెల్యేలు పోటీ పడటం వివాదాస్పదమవుతోంది. కోఆపరేటివ్ చట్టానికి వ్యతిరేకంగా బోర్డు తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్షాలు, ఆశావహులు ఆందోళనకు దిగారు. మదర్ డైరీలో మంత్రి జగదీష్ రెడ్డి పెత్తనం చెలాయిస్తూ రాబందులు డైరీగా మార్చేశారని కాంగ్రెస్ నేత బీర్ల ఐలయ్య సంచలన ఆరోపణలు చేశారు. గతంలోనూ రెండుకోట్లకు చైర్మెన్ పదవిని అమ్ముకున్నారని ఆరోపించారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు జోక్యం చేసుకుని ఓడిపోతామనే భయంతో ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. గతంలో డైరెక్టర్లుగా పనిచేసిన గుత్తా సుంఖేందర్ రెడ్డి, దివంగత నర్సింహారెడ్డి, గుత్తా జితేందర్ రెడ్డి మదర్ డైరీని అభివృద్ధి చేస్తే..ప్రస్తుత చైర్మెన్ భ్రష్టుపట్టించారని విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందున రెండు పోస్టులను ఆలేరు అభ్యర్థులకే ఇస్తే రాజకీయ ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆశించారు. కానీ, అందుకు పోటీగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వర్గం కూడా డైరెక్టర్ పదవిని ఆశిస్తోంది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సోదరుడు గుత్తా జితేందర్ రెడ్డిని డైరెక్టర్ గా చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పట్టుబడుతున్నారు. ఎమ్మెల్యేల మధ్య పోటీ ఒక ఎత్తైతే కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్య తన క్యాండిడేట్ ను డైరెక్టర్ పదవికి నిలబెట్టాలని చూస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 21 వరకు నామినేషన్లను స్వీకరించాలి. వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి తుది జాబితాను ఈనెల 27 తేదీన ప్రకటించాల్సి ఉంది. అదే రోజున జనరల్ బాడీ మీటింగ్ పెట్టి, ఎన్నికలు నిర్వహించాల్సింది?. కానీ, సహేతుకమైన కారణాలు చూపకుండా బోర్డులోని 15 మంది డైరెక్టర్లు ఏకపక్షంగా తీర్మానం చేసి ఎన్నికల ప్రక్రియను అర్ధాంతరంగా ఆపేశారు. ఈనెల 30వ తేదీన మూడు డైరెక్టర్ల స్థానాలు ఖాళీ కానున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఒకటి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలి. రంగారెడ్డి జిల్లా పోస్టు రిజర్వ్ కేటగిరిలో ఉన్నందున మిగిలిన రెండు పోస్టుల కోసం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత భర్త డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి పోటీ పడుతున్నారు. అత్యధిక సొసైటీలు ఆలేరు నియోజకవర్గంలో ఉన్నందున రెండు డైరెక్టర్ల స్థానాలు తనకే కావాలని ఎమ్మెల్యే వర్గం పట్టుబడుతోంది. కోఆపరేటివ్ యాక్ట్ ప్రకారం ప్రతి ఏడాది సెప్టెంబర్ 30వ తేదీలోగా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించాలి. రొటేషన్ సిస్టమ్ డైరెక్టర ఎన్నికలు జరపాలి. అలాగే ఆడిట్ రిపోర్ట్ ఆమోదం పొందాలి. ఇవేవీ జరగకపోతే మొత్తం పాలక మండలి రద్దవుతుంది. అంతేగాక మూడేళ్ల పాటు పాలక మండలిలోని 15 మంది డై రెక్టర్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులవుతారు. ఒకవేళ ఎన్నికలు ఆపాల్సి వస్తే బలమైన కారణాలు చూపించాలి. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే తప్ప ఎన్నికలు వాయిదా వేయడానికి వీల్లేదు. అది కూడా కో-ఆపరేటివ్ కమిషనర్ అనుమతి తీసుకున్నాకే ఎన్నికలు వాయిదా వేయాలి. కానీ, ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, నామినేషన్లు తీసుకునే క్రమంలో ఉన్నపళంగా వాయిదా వేయడం సొసైటీ రూల్స్ కు పూర్తి విరుద్ధమనే వాదన వినిపిస్తోంది.

# నేల చూపుల్లో గోల్డ్...!

హైదరాబాద్, అక్టోబర్ 01 :అమెరికాలో వడ్డీ రేట్ల పెంపు ఎక్కువ కాలం కొనసాగుతుందన్న అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి రేటు పతనం కొనసాగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 1,873 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం ధర 250 స్వచ్ఛమైన పసిడి ధర 270 చొప్పున తగ్గాయి. కిలో వెండి రేటు 1000 పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల (తులం) 22 క్యారెట్ల బంగారం ధర 53,650 కి చేరింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 58,530 గా ఉంది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 77,500 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర 53,650 కి చేరింది. 24 క్యారెట్ల బిస్కెట్ బంగారం ధర 58,530 గా నమోదైంది. ఇక్కడ కిలో వెండి ధర 77,500 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.



దేశంలోని వివిధ నగరాల్లో పసిడి ధరలు

చెన్నైలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 53,900 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 58,800 కి చేరింది. కోయంబత్తూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 53,650 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 58,530 కి చేరింది. పుణెలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

దిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,800 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 58,680 గా నమోదైంది. జైపూర్, లఖ్‌నవూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

కోల్‌కతా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,650 గా, 24 క్యారెట్ల బంగారం ధర 58,530 గా ఉంది. నాగ్‌పుర్‌లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,650 గా, 24 క్యారెట్ల బంగారం ధర 58,530 గా ఉంది. మైసూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

కేరళలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,650 గా, 24 క్యారెట్ల బంగారం ధర 58,530 గా ఉంది. భువనేశ్వర్‌లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

ప్లాటినం ధర

10 గ్రాముల 'ప్లాటినం' ధర 660 పెరిగి 24,370 వద్దకు చేరింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం సహా దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధర అమల్లో ఉంది.

పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే అనేక పరిణామాల మీద ఈ మార్పులు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరగడం లేదా తగ్గడం వల్ల మన దేశంలో ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్‌లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి, తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ద్రవ్యోల్బణం, ప్రపంచ కేంద్ర బ్యాంకుల వద్ద బంగారం నిల్వలు, వడ్డీ రేట్ల పెరుగుదల లేదా తగ్గుదల, వివిధ జ్యువెలరీ మార్కెట్లలోని డిమాండ్‌లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి.

# సాకారమైన చనాక- కొరాట ప్రాజెక్టు

అదిలాబాద్, అక్టోబర్ 01:ఆదిలాబాద్ జిల్లా రైతుల నాలుగు దశాబ్దాల కల సాకరమవుతోంది. జిల్లాలో నిర్మించిన చనాక- కొరాట ప్రాజెక్టు ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. జిల్లాలోని మహారాష్ట్ర సరిహద్దులోని పెన్ గంగా నదిపై నిర్మించిన చనాక- కొరాట ప్రాజెక్టు వెటరన్‌ను అధికారులు రెండో రోజు విజయవంతంగా నిర్వహించారు. డ్రైరన్‌ను పూర్తి చేసిన అధికారులు.. తెల్లారే అంటే గురువారం రోజున వెట్‌రన్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. శుక్రవారం రోజు సైతం వెట్‌రన్ సక్సెస్ చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి. ఇప్పటికే బ్యారేజీ, గేట్ల నిర్మాణం పూర్తయింది. సైడ్‌వాల్స్ నిర్మాణ



పనులను కూడా పూర్తిచేశారు. హత్తీఘాట్ వద్ద పంప్‌హౌజ్ నిర్మాణ పనులు కూడా కంప్లీట్ అయ్యాయి. ఇప్పటికే మొత్తంగా మూడు 5.5, మూడు 12 మెగావాట్ల మోటర్లను కూడా ఏర్పాటు చేశారు. 5.5 మెగావాట్ల మోటర్ల డ్రైరన్‌ను కూడా ఇటీవలే నిర్వహించారు. మరోవైపు.. కాలువల నిర్మాణాలు కూడా చకచకా సాగుతున్నాయి. లోయర్ పెన్‌గంగా కెనాల్‌కు సంబంధించి డీ14, డీ15, డీ16 కాలువలు పూర్తికాగా.. దాని కింద 5 వేల ఎకరాలు ఉన్నాయి. ఈ సీజన్‌లోనే ఆ ఆయకట్టుకు నీరందించేందుకు అధికారులు అన్నిరకాలుగా కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగానే డ్రైరన్, వెట్ రన్ నిర్వహించగా.. అవి విజయవంతమయ్యాయి. త్వరలోనే ప్రాజెక్టును ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మహారాష్ట్ర సరిహద్దులోని జైనథ్ మండలం కొరాట వద్ద పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న చనాక- కొరాట ప్రాజెక్టు వల్ల ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ఏకంగా 52 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. వెట్‌రన్ విజయవంతం కాగా.. రైతులకు వానకాలం పంటలకు అవసరమైన సాగునీటిని అందించేందుకు కసరత్తు చేస్తున్నట్టు అధికారులు చెప్తున్నారు. బ్యారేజీ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు పంప్‌హౌస్‌ను నిర్మించి 5.5 మెగావాట్ల సామర్థ్యమున్న 3 మోటర్లు ఏర్పాటు చేయగా ఒక మోటార్ ద్వారా నీటిని కాలువలోకి వదిలారు. దీంతో.. నలభై ఏళ్లుగా ఎదురుచూస్తున్న జిల్లా వాసుల కల సాకరమైనట్టైంది.

# అమరావతిపై కాగ్ అక్షింతలు



విజయవాడ, అక్టోబర్ 01 : రాజధాని అమరావతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కాగ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. భూ సమీకరణ కోసం చేసిన వేల కోట్ల రూపాయల ఖర్చు నిరుపయోగంగా మారిందని, ఇప్పటికే వందల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు నిష్ఫలంగా మారాయని పేర్కొంది ఈ మేరకు కాగ్ రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు శాసనసభలో ప్రవేశపెట్టింది. ‘2019నుండి అమరావతికి బడ్జెట్ సహకారం లేదు’ అని ఈ నివేదికలో కాగ్ నిర్ధారించింది. ‘రాజధాని నగర అభివృద్ధిపై విధానపరమైన మార్పు కారణంగా 55 ప్యాకేజిలపై అనిశ్చితి నెలకొంది’ అని పేర్కొంది. 2019 నుంచి నిర్ణయించిన ప్రణాళిక కోసం కనీసం బడ్జెట్ సహకారం అందించేందుకు కూడా ప్రయత్నం జరగలేదని కాగ్ పేర్కొంది. 33,476 కోట్ల రుణంగా సమీకరించుకోవాల్సి ఉండగా, కేవలం 8,540 కోట్లు మాత్రమే సమీకరించుకున్నారని పేర్కొంది. ప్రభుత్వ విధానం మారిన ఫలితంగా 2019 నుంచి కాలపరిమితి లేకుండా ఉన్న 55 ప్యాకేజిల ఒప్పందాలపై అనిశ్చితి నెలకొందని వ్యాఖ్యానించింది. ఈ 55 ప్యాకేజి పనులు పూర్తి చేసేందుకు 28,048 కోట్లు కావాల్సి ఉందని పేర్కొంది. వీటి భూసమీకరణకు 2,245 కోట్ల రూపాయలు సిఆర్‌డిఎ వ్యయం చేసిందని, ఇలా సేకరించిన భూమి అంతా నిరుపయోగంగా పడి ఉందని విమర్శించింది. సమీకరించిన భూమిలో మౌళికాభివృద్ధి కోసం రూ.13,803 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం 183 కోట్లు మాత్రమే అక్టోబర్ 2021 వరకు ఖర్చు చేసినట్లు గుర్తించినట్లు కాగ్ వెల్లడించింది. దీంతో 2021 సెప్టెంబర్ వరకు 16 ప్యాకేజిల్లో నాలుగు ప్యాకేజిల్లో కేవలం 10 నుంచి 18 శాతం పురోగతి ఉన్నట్లు పేర్కొంది. మరో 12 ప్యాకేజిలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని పేర్కొంది. అనేక ప్యాకేజిల్లో రూ. 3,213 కోట్లు వ్యయం చేసినా ఆ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని కాగ్ ఆక్షేపించింది. మరో రూ. 270 కోట్లతో పైపులు కొనుగోలు చేసినా అవి నిరుపయోగంగా పడి ఉన్నాయని, దీంతో ఆ వ్యయం నిష్ఫలమైందని కాగ్ ఆక్షేపించింది. రహదారుల నిర్మాణంలోనూ నిష్ఫల వ్యయం కనిపించిందిని కాగ్ ఆరోపించింది. ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉన్న సీడ్ యాక్సెస్ రహదారిని భవిష్యత్తు ట్రాఫిక్‌కు అనుగుణంగా తొమ్మిది లేన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని భావించి విస్తరణ పనులు ప్రారంభించారని, అయితే భూసేకణ సమస్య కారణంగా 44 కోట్లు వ్యయం అనాలోచితంగా చేసినట్టయిందని కాగ్ పేర్కొంది. ప్రభుత్వ భవనాలకు సంబంధించి 19 ప్యాకేజిల్లో 6,848 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రెండు ప్యాకేజిల్లో 527 కోట్లుతో పనులు పూర్తయ్యాయని, మిగిలిన 17 ప్యాకేజిల్లో 1,505 కోట్లు వ్యయం చేశారని, అవి పూర్తి కాలేదని కాగ్ పేర్కొంది. 2019 నుంచి అన్ని ప్యాకేజిల పనులు నిలిచిపోవడంతో వాటి పురోగతిపై సందిగ్ధం నెలకొందని కాగ్ అభిప్రాయపడింది. ఫలితంగా అప్పటివరకు ఖర్చు చేసిన 1,505 కోట్ల రూపాయల నిధులు కూడా నిరుపయోగమయ్యాయని కాగ్ విమర్శిరచింది. అలాగే అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులకు 208 కోట్లుతో కొనుగోలు చేసిన సామగ్రి కూడా నిరుపయోగంగా పడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. మరికొన్ని పనుల్లో కూడా కోట్లాది రూపాయలు వృధాగా మారిపోయాయని కాగ్ ఆక్షేపించింది.2019 నుంచి నిర్ణయించిన ప్రణాళిక కోసం కనీసం బడ్జెట్ సహకారం అందించేందుకు కూడా ప్రయత్నించలేదని కాగ్ పేర్కొంది. 33,476 కోట్ల రుణంగా సమీకరించుకోవాల్సి ఉండగా, కేవలం 8,540 కోట్లు మాత్రమే నమీకరించుకున్నారని పేర్కొంది.అమరావతి రాజధాని నిర్మాణంలో ప్యాకేజిలపై ఇంకా అనిశ్చితి నెలకొందని పేర్కొంది. 2019 నుంచి కాలపరిమితి లేకుండా ఉన్న 55 ప్యాకేజిల ఒప్పందాలపై అనిశ్చితి పెరుగుతోందని వ్యాఖ్యానించింది. ఈ 55 ప్యాకేజి పనులు పూర్తి చేసేందుకు 28,048 కోట్లు కావాల్సి ఉందని పేర్కొంది. వీటి భూసమీకరణకు 2,245 కోట్లు క్రిడా వ్యయం చేసిందని, ఇలా సేకరించిన భూమి అంతా నిరుపయోగంగా పడి ఉందని అభిసంశించింది. సమీకరించిన భూమిలో మౌళికాభివృద్ధి కోసం 13,803 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం 183 కోట్లు మాత్రమే అక్టోబర్ 2021 వరకు ఖర్చు చేసినట్లు గుర్తించినట్లు కాగ్ వెల్లడించింది. దీంతో 2021 సెప్టెంబర్ వరకు 16 ప్యాకేజిల్లో నాలుగు ప్యాకేజిల్లో కేవలం 10 నుంచి 18 శాతం పురోగతి సాధించినట్లు కాగ్ వెల్లడించింది. మరో 12 ప్యాకేజిలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని పేర్కొంది.అమరావతి నిర్మాణానికి సంబంధించి గత టిడిపి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలను కాగ్ తప్పు పట్టింది. రాజధానికి అవసరమైన భూమిలో 70 శాతాన్ని భూనమీకరణ ద్వారా సేకరించాలని అప్పట్లో తీసుకున్న నిర్ణయం కారణంగా రానున్న కాలంలో భారీ ఆర్థిక భారం పడనుందని కాగ్ పేర్కొంది. మాస్టర్ ప్లాన్ తయారీలో కూడా కన్సల్టెంట్లను నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేయడాన్ని కూడా ప్రస్తావించింది. అందుకే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలు లేకుండా 33,476 కోట్లతో సిఆర్‌డిఎ, ఎడిసిఎల్‌లు అనేక ప్యాకేజిలకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయని పేర్కొంది. ఫలితంగా 2016 నుంచి 2023 వరకు 55,343 కోట్లు అవసరం కాగా, అన్ని ఆర్థిక వనరుల నుంచి కేవలం 11,487 కోట్లు మాత్రమే సమీకరించుకోగలిగారని వివరించింది.

## లైసెన్సులు మరో ఏడాది



విజయవాడ, అక్టోబర్ 01 :ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే మద్యం షాపుల గడువు ముగియనుంది.. అక్టోబర్‌తో మద్యం దుకాణాల గడువు ముగుస్తుంది.. అయితే.. షాపులకు కాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం.. మద్యం షాపుల కాలపరిమితిని మరో ఏడాది పొడిగిస్తున్నట్టు జీవో ఎంఎస్ నెంబర్ 466ను జారీ చేశారు అబ్కారీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ.. ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ ప్రతిపాదనల మేరకు ఈ ఏడాది కూడా గతేడాది లాగే 2,934 షాపులను కొనసాగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కాగా, ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ ఇచ్చిన హామీ దశలవారీగా మద్యపాన నిషేధం.. కానీ, అది కార్యరూపం దాల్చలేదనే విమర్శలు గున్నాయి.. ఇదే సమయంలో.. ప్రైవేటు దుకాణాలను మూసి వేయించిన జగన్ సర్కార్.. నూతన లిక్కర్ పాలసీ తీసుకువచ్చి.. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడుపుతోంది.. అనేక రకాల నూతన బ్రాండ్ ల మద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. మద్యం సామాన్యులకు దూరం చేయాలన్న ఆలోచనా..? ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలన్న తపనా..? అనే చర్చ తర్వాత విషయం.. కానీ.. ప్రభుత్వం మద్యం ధరలను అమాంతం పెంచేసింది.. బెల్టు షాపులను రద్దు చేసింది. విడతల వారీగా మద్యం దుకాణాలను, మద్యం విక్రయాలను తగ్గించడమే తమ టార్గెట్‌గా చెబుతున్నారు.. ప్రతి ఏటా 25 శాతం మద్య దుకాణాలను ఎత్తివేసే ప్రణాళికలను రూపొందించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. ఈ ఏడాది కూడా గతేడాది లాగే 2,934 షాపులను కొనసిగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొనడంపై విమర్శలు వినిపిస్తున్నాయి

# బటన్ నొక్కుతున్నా..పడని డబ్బులు

తిరుపతి, అక్టోబర్ 01 :సీఎం జగన్ రెడ్డి కొత్త బటన్ నొక్కుతున్నారు. వాహన మిత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్లో పదివేలు జమ చేయబోతున్నారు. ఏపీలో ఆటోలు, కార్లు ఇలాంటి వాహనాలపై ఆధారపడేవాళ్లు నియోజకవర్గానికి వెయ్యి మంది కూడా లేరా అని ఆశ్చర్యపోవద్దు. ప్రభుత్వానికి చెందిన ఏ పథకానికి అయినా లబ్దిదారులను ఆ మేరకే ఎంపిక చేస్తారు. ఆ విషయం పక్కన పెడితే.. బటన్ నొక్కితే డబ్బులు వస్తాయా లేదా అన్నదానిపై స్పష్టత లేకుండా పోయింది. సీఎం జగన్ రెడ్డి నెల రోజుల కిందట ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు రూ. ఆరు వందల కోట్లకు బటన్ నొక్కారు. ఇందు కోసం కోట్ల ఖర్చుతో బహిరంగసభ ఏర్పాటు చేసి రాజకీయంగా అందర్నీ తిట్టారు. మరి ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు పడ్డాయా అంటే.. ఇప్పటికీ అరవై శాతం మందికి జమ కాలేదు. ఓ వైపు కాలేజీలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నాయి. మరో వైపు డబ్బులు జమ కాలేదు. ఇటీవలే కాపు నేస్తం బటన్ నొక్కారు. ఎప్పుడు పడతాయో తెలియదు. ఓ నాలుగైదు శాతం మంది ఖాతాల్లో డబ్బులేసి.. మిగతా వారిని ఎదురు చూసేటట్లు చేస్తున్నారు. ఎవరైనా రాలేదు అని బయటకు చెబితే ఇక శాశ్వతంగా రావనే బెదిరింపులు షురూ చేస్తున్నారు. కామెడీ ఏమిటంటే. .. అమ్మఒడి డబ్బులు ఇప్పటికీ కొంత మందికి జమ చేస్తూనే ఉన్నారు. తాజాగా వాహన మిత్ర బటన్ నొక్కుతున్నారు. ఎప్పటికే జమ చేస్తారో. ఎప్పుడు డబ్బులు ఉంటే.. అప్పుడు జమ చేసేదానికి బటన్ నొక్కాడనికి ఫుల్ పేజీ ప్రకటనలు? కోట్లు ఖర్చు పెట్టి బహిరంగసభలు ఎందుకనేది అర్థం కాని విషయం. డబ్బులు లేక ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టే పరిస్థితికి ప్రభుత్వం వచ్చింది. ఈ నెలలో చేయూత పథకం కింద మహిళల ఖాతాల్లో నగదు జమ చేయాల్సి ఉంది. కానీ దాని గురించి ఇంకా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. మొత్తంగా పథకాల క్యాలెండర్ కూడా దారి తప్పింది. డబ్బులూ సమయానికి రావడం లేదు. ఇక జగన్ రెడ్డి అవసరం ఏమిటన్న చర్చ కూడా ప్రారంభమయింది.

# బాలినేనిపై అనుచరుల ఒత్తిడి



ఒంగోలు, అక్టోబర్ 01 : బాలినేని పరిస్థితి ప్రత్యర్థి పార్టీ నేతలకు కూడా రాకూడదని అంటూ జాలిపడుతున్నారు సొంత పార్టీ నేతలు. పార్టీలో తగిన గౌరవం లేకపోవడం.. ఆ బాధను వెళ్లగక్కుతూ అల్టిమేటం జారీచేయడం.. ఇంతలోనే తాడేపల్లి నుండి పిలుపు రావడం.. అక్కడ బుజ్జగింపులు.. కాలరెగరేసుకుని బయటకు వచ్చినా పార్టీలో ప్రాధాన్యత విషయంలో షరామామూలు పరిస్థితి.. గత నాలుగేళ్లుగా బాలినేని పరిస్థితి పార్టీలో ఇలాగే కొనసాగుతోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బాలినేని శ్రీనివాస్ కీలక నేత. నాడు వైఎస్సార్.. నేడు జగన్ హయాంలోనూ ఓ వెలుగు వెలిగారు. అయితే, ఇదంతా వైసీపీ అధికారంలోకి రాకముందు మాట. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక బాలినేనికి ప్రాధాన్యత సంగతి అటుంచి కనీస గౌరవం, మర్యాదా కూడా లేకుండా పోయింది. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత బాలినేనికి మంత్రిగా అవకాశం ఇచ్చారు. అంతకు ముందు ఆయన మంత్రి పదవిని వదులుకొని జగన్ వెంట వచ్చారు. బహుశా అందుకే తొలి క్యాబినెట్ లో ఆయనకు అవకాశం దక్కింది. కానీ మంత్రి వర్గ విస్తరణలో బాలినేనిని మంత్రి పదవి నుంచి జగన్ తప్పించారు. అదే సమయంలో అదే ప్రకాశం జిల్లాకు చెందిన సురేష్ ను కేబినెట్ లో కొనసాగించారు. దీనిపై బాలినేని మనస్తాపానికి గురయ్యారు. దానిని బహిరంగంగానే వ్యక్తం చేశారు. అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డెక్కారు. చివరికి తాడేపల్లి ప్యాలస్ నుంచి పిలుపు వచ్చింది. బుజ్జగించారు. బాలినేని సర్దుకు పోయారు. ఇఖ అక్కడ నుండి వైసీపీలో ఆయనను పక్కన పెట్టేయడం ఆరంభమైంది. ఇది కాస్త తారాస్థాయికి చేరడంతో బాలినేని ఆ మధ్య అసంతృప్తికి లోనయ్యారు. కారణామేంటా అని ఆరాతీస్తే.. సొంత జిల్లాలో ఆయనకు ప్రాధాన్యత లేకపోవడంతో కినుకు వహించారని తేలింది. ఆఖరికి పోలీసులు, ఎమ్మార్వోలు, ముఖ్య అధికారుల బదిలీల విషయంలో కూడా ఆయనకు తెలియకుండానే అన్నీ జరిగిపోతున్నాయి. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా బయటకు చెప్పుకుని ఆవేదనకు గురయ్యారు. అప్పట్లో ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగింది.బాలినేని అసంతృప్తికి కారణం వైవీ సుబ్బారెడ్డే అని అందరికీ తెలిసిందే. నిజానికి సుబ్బారెడ్డి, బాలినేనికి ఇద్దరికీ సీఎం జగన్ తో బంధుత్వం ఉంది. జగన్ పార్టీ ఏర్పాటు నుంచి ఇద్దరూ కలిసే పార్టీ కోసం పని చేసారు. కానీ, తర్వాత ఇద్దరి మధ్య విబేధాలు తలెత్తి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరింది. అధిష్టానం సుబ్బారెడ్డికి ప్రాధాన్యత ఇవ్వడంతో బాలినేని అలకబూని మీడియాకెక్కారు. దీంతో అధిష్టానం పిలిచి బుజ్జగించడంతో అప్పటికి అది సమసిపోయింది. కానీ ఇప్పుడు మరోసారి బాలినేనికి అదే పరిస్థితి వచ్చినట్లు తెలుస్తుంది. తాజాగా బాలినేని ముఖ్య అనుచరులైన భవనం శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డిలను పార్టీ సస్పెండ్ చేసింది. వీరిద్దరూ పర్చూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో కీలకంగా వ్యవహరిస్తూ ఉంటారు. బాలినేనికి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండానే వీరిని సస్పెండ్ చేశారు. ఈ చర్యలపై బాలినేని తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించిన బాలినేని.. 48 గంటల్లోగా తన అనుచరులను తిరిగి పార్టీలోకి తీసుకోకపోతే డైరెక్ట్ గా జగన్ ను కలుస్తానని హెచ్చరికలాంటి అల్టిమేటమ్ జారీ చేశారు. అయితే, పరిస్థితి చూస్తే మాత్రం బాలినేనిరి పొమ్మనలేక పొగబెడుతున్నారనే చర్చ ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయ వర్గాలలో జోరుగా నడుస్తున్నది. ఇదంతా సీఎం జగన్ కు తెలిసే జరుగుతోందని కూడా అంటున్నారు. బాలినేనిని పక్కన పెట్టడం అనే కార్యక్రమం అంతా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని అంటున్నారు. తాజాగా విజయసాయిరెడ్డిని ఈజిల్లాకు ఇన్ చార్జ్ గా నియమించారు. కానీ, బాలినేనికే ప్రాధాన్యం ఉంటుందని చెప్పిన అధిష్టానం.. బాలినేనే జిల్లాను చూసుకుంటారని కూడా చెప్పారు.కానీ పరిస్థితి చూస్తే మాత్రం తేడాగా కనిపిస్తుంది. మొన్నటి వరకూ వైవీ సుబ్బారెడ్డి బాలినేనికి బల్లెంలా తయారైతే ఇప్పుడు విజయసాయిని స్వయంగా అధిష్టానమే పంపించడం చూస్తుంటే జగన్ కే బాలినేని జిల్లాపై పెత్తనం చేయడం ఇష్టంలేదన్న అనుమానాలు పార్టీ వర్గాలలోనే వ్యక్తం అవుతున్నాయి. అయితే పలుమార్లు అవమానించినా బాలినేని మాత్రం పార్టీని పట్టుకు వేలాడడం ఆయన అనుచరులకు సుతరామూ నచ్చడం లేదు. ఏదో ఒక నిర్ణయం తీసుకోండంటూ ఆయనపై ఒత్తిడి పెరుగుతోందని అంటున్నారు. చూడాలి ఇప్పటికైనా బాలినేని ఆయన దారి ఆయన చూసుకుంటారా? లేక మళ్ళీ బుజ్జగింపులకు తలొగ్గి పార్టీలోనే కొనసాగుతారా అన్నది చూడాల్సి ఉంది.

# సౌతిండియాలో డీకే కింగ్...?



బెంగళూరు, అక్టోబర్ 01 :డీకే శివకుమార్.. కన్నడనాట కాంగ్రెస్ విజయం తర్వాత ఒక్కసారిగా ఆయన గ్రాఫ్ పెరిగింది. ఏ పార్టీలో అయినా.. ఒకరుంటారు. ఆ వ్యక్తిని కలిస్తే చాలు పని త్వరగా అయిపోతుంది. ఆయనకు అపారమైన అనుభవమే కాదు.. అంతులేని పలుకుబడి.. ఏదైనా చేయగలిగే సామర్థ్యం ఉంటుంది. సౌతిండియా కాంగ్రెస్‌కు అలాంటి వారే డీకే శివకుమార్. దక్షిణాదిలో కాంగ్రెస్ ఏం చేయాలన్నా.. శివన్న అనుగ్రహం ఉండాల్సిందే. ఆయనతో అయితే పని వెంటనే అయిపోతుంది. అంతేకాదు.. అధిష్టానానికి డైరెక్ట్ యాక్సెస్ ఉండడం వల్ల ఆయన దగ్గరికే సౌత్ కాంగ్రెస్ పాలిటిక్స్ చేరుకుంటున్నాయి. కర్నాటకలో కాంగ్రెస్ విజయం దాదాపు ఆయన ఖాతాలోకే వెళ్లింది. అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి ఫండింగ్ వరకు అంతా ఆయనే చూసుకున్నారు. దీంతో కాంగ్రెస్ పెద్దలు శివకుమార్‌ని ప్రత్యేకమైన లీడర్‌గా పరిగణిస్తోంది. అంతేకాదు పెద్దలతో ఏదైనా పనుంటే శివన్ననే కలుస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ఇతర పార్టీల్లో ఉండే ఆశావహులు రేవంత్ రెడ్డి పలుమార్లు డీకే శివకుమార్‌తో భేటీ అయిన సందర్భాలున్నాయి. అయితే అప్పటివరకు కాంగ్రెస్ నేతలే కలుస్తుండడం ఒక ఎత్తైతే.. కొన్ని నెలల క్రితం వైఎస్ షర్మిల డీకే శివకుమార్‌ని కలవడం మరో ఎత్తు. కాంగ్రెసేతర నేత కావడంతో పార్టీ విలీన ప్రచారం జోరందుకుంది. డీకేతో అవే చర్చలు జరిగినట్లు లీకులు బయటకు వచ్చాయి. పాత పరిచయాలు.. వైఎస్సార్ ఉన్నప్పటి నుంచి ఫ్యామిలీ ఫ్రెండ్స్ కావడంతోనే.. కర్నాటక విజయంపై అభినందించడానికి కలిశానంటూ షర్మిల క్లారిటీ ఇచ్చారు. కాని అప్పటి నుంచి జరుగుతున్న పరిణామాలు వేరు.ఇక.. పార్టీలో చేరకముందే తుమ్మల నాగేశ్వరరావు కూడా డీకే శివకుమార్‌ని కలిశారు. ఆయనతో చర్చల తర్వాతే పార్టీ కండువా కప్పుకున్నారు తుమ్మల. ఇక నిన్న మోత్కుపల్లి నర్సింహులు కూడా డీకేని కలవడం ఆయన కూడా పార్టీ మారతారని.. అధిష్టానాన్ని కలవడంలో భాగంగానే డీకేని ప్రసన్నం చేసుకునేందుకు బెంగళూరు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా ఇతర పార్టీ నేతలు వరుసగా కలవడం చూస్తే.. కాంగ్రెస్‌లో శివన్న ఇమేజ్‌ని.. ఆయన మాటకు.. వ్యూహాలకు ఉన్న వాల్యూని అర్థం చేసుకోవచ్చు. కర్నాటకలో పాపులర్ లీడర్ మాత్రమే కాదు.. సౌత్ రీజియన్‌లో కాంగ్రెస్‌కి డీకే కింగే అని చెప్పాలి. మకుటం లేని మహారాజుగా చలామణి అవుతున్నారు డీకే శివకుమార్.

# మధిర నియోజకవర్గం లోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేయాలి



మధిర రూరల్అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా రాంబాబు ప్రతి ఒక్క దళిత కుటుంబానికి ప్రతి ఒక్కరికి దళిత బంధు నియోజకవర్గంలో ఐదు మండలాల ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదే కాకుండాసత్తుపల్లి లో మాదిరి ఐదు మండలాలకు దళిత బందు వర్తింపజేయాలిఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సి నియోజక వర్గాలకు ఒకే ప్రాధాన్యత ఇవ్వాలి మధిర నియోజకవర్గంలో 60 వేలకు పైగా దళిత కుటుంబాలు లెదర్ పార్క్ కోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న దళితులు రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన లెదర్ పార్క్ పై మౌనం దళిత బంధు ప్రకటన చేయకపోతే స్థానిక దళితులతో కలిసి పోరాటం సత్తుపల్లి నియోజకవర్గం మాదిరి గానే మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాలకు దళిత బంధు పథకం వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం సత్తుపల్లిలో నిర్వహించిన టిఆర్ఎస్ సభలో సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు దళిత బంధు పథకం ప్రకటించి మధిర నియోజక వర్గంలోని కేవలం బోనకల్లు మండలానికి మాత్రమే దళిత బంధు పథకం వర్తిస్తుందని ప్రకటన చేయడం కడు విచారకరం అని ఆయన విమర్శించారు . మధిర నియోజకవర్గంలో సుమారు 60 వేలకు పైగా పేద దళిత కుటుంబాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో చింతకాని మండలానికి ప్రకటించి ఇప్పుడు బోనకల్లు మండలంలో ప్రకటన చేయటం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు ముదిగొండ మధిర ఎరుపాలెం మండలంలో ఉన్న పేద దళిత వర్గాల ప్రజల అభ్యున్నతి మీకు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు ఇప్పటికే రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నియోజక వర్గంలో దళితుల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం 23 ఎకరాల స్థలాన్ని మడుపల్లిలో కేటాయించగా దానిలో లెదర్ పార్క్ నిర్మాణం పై ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు . దళితులను కేవలం ఓటు బ్యాంకు వాడుకోవటం కోసం మాత్రమే ఒక్కో మండలానికి వారికి నచ్చిన మండలాలకు దళిత బంధు ప్రకటిస్తున్నారని ఆయన విమర్శించారు గత 9 ఏండ్లుగా మదర్ నియోజకవర్గంలో లెదర్ పార్క్ నిర్మాణం ఏర్పాటు పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్క ప్రకటన కూడా చేయలేదని ఆయన విమర్శించారు కేవలం స్థానిక దళితులను ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటూ వారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు లెదర్ పార్క్ నిర్మాణం జరిగితే తమ జీవితాలు బాగుపడతాయని ఆశతో సభ్యత్వాలు చేరి దశాబ్ద కాలంగా దళిత కుటుంబాలు ఎదురు చూసి చాలామంది కమిటీ సభ్యులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికీ వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదల లేక అనేక అగచాట్లు పడుతున్నారని ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ మదర్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న కమల్ రాజుకు నిజంగా స్థానిక దళితుల పట్ల వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే నియోజకవర్గ పరిధిలో ఉన్న మిగతా మూడు మండలాలకు కూడా దళిత బంధు పథకం వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో స్థానిక దళిత కుటుంబాలతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలోస్వచ్ఛత హి సేవ




మధిర అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత భారత్ స్వచ్ఛత సేవ కార్యక్రమములో భాగముగా అక్టోబర్ 1 స్వచ్ఛత సేవా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మునిసిపల్ కమీషనర్ రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చైర్ పర్సన్ కమీషనర్ చిపిరి పట్టి శ్రమదానం చేసినారు, ఈ సందర్బంగా చైర్ పర్సన్ లత మాట్లాడుతూ పరిసరాల శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదని తెలిపారు. స్వచ్ఛతాహి కార్యక్రమం ద్వారా రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు. పరిశుభ్రత కోసం శ్రమదానం చేద్దాం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాము అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత , 14 వ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు రైతు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ , కపిలవాయి జగన్మోహన్ రావు , మున్సిపల్ మేనేజర్, వార్డు ఇన్చార్జులు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామానికి వన్నె తెచ్చిన యువతను సన్మానించిన సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: జూనియర్ లైన్ మాన్ (జే ఎల్ ఎం) గా ఉద్యోగం పొందిన చిందం శేకర్ కి వెటర్నరీ డాక్టర్ కోర్సులో ఉచిత సీటు పొందిన ఆనంద్ కుమార్ కి సర్పంచ్ ఆద్వర్యంలో సన్మాన%శీ% ఆరుట్ల గ్రామానికి చెందిన రైతు చిందం కొమురయ్య కుమారుడు చిందం శేఖర్ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్లో లైన్మెన్ గా ఉద్యోగం పొందినందున గ్రామ పెద్దలు సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ,అలాగే ఆరుట్ల మాజీ సర్పంచ్ మోహన్ నాయక్ కుమారుడు ఆనంద్ కుమార్ వెటర్నరీ డాక్టర్ కోర్సులో ఉచిత సీటు పొందినందున ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు పంబాల శివకుమార్ , గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ చైర్మన్ మరియు సెక్రెటరీ చిందం జంగయ్య, బైకని మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు గుడిమల్లి చంద్రయ్య, సాతిరి ఏళ్లేశ , ఏటీఎం జంగయ్య, ఎన్నిదుల సురేష్, మోహన్ నాయక్, లక్ష్మా నాయక్, చిందం కృష్ణ, వస్పరి కుమార్, సుంకరి ప్రవీణ్ కుమార్, అనిల్ రాజు, మధు సూదన్ రెడ్డి, చిందం శ్రీను, నిట్టు వెంకటేష్, రావుల బాలరాజు, చిందం దినేష్ లు ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాదయాత్ర



ఎర్రుపాలెం, అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: ఎర్రిపాలెం మండలం జమలాపురం గ్రామంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఆయనపై పెట్టిన కేసులు వెంటనే రద్దు చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మర్సుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. సైకో పోవాలి,సైకిల్ రావాలి, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారికి ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షుడు దోమందుల సామేలు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు,జమలాపురం గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు సంఘీభావం తెలిపి వారికి మంచి నీరు,ఫలహారంలు అందించారు. ఈ కార్యక్రమంలో మురు సుమల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసరావు,మోతల వెంకట సుబ్బారావు, కళ్యాణం సాంబశివరావు, గొల్లపూడి సాయిరాం, బోజెండ్ల కోటేశ్వరరావు, బోయపాటి పెద్దబ్బాయి, జవ్వాది శివ,కిలారు మల్లేశ్వరి,భోజళ్ళ లక్ష్మి, సిరివల్ల వెంకట కోటేశ్వరరావు,సగ్గుర్తి మురళి,వాసిరెడ్డి శివకుమారి,దోమందుల ఎలిజిబెత్ రాణి, వీరమాచినేని వెంకట కృష్ణారావు,నన్నపనేని రామారావు,ఎర్రగుంట శ్రీనివాసరావు,రాజా,ఎల్ పూర్ణ చంద్రారెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేసిన సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ



మధిర రూరల్ అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: మండలం పరిధిలో ఆత్కూరు గ్రామం లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ పిలుపు మేరకు గ్రామ ప్రజలు శ్రమదానం లో పాల్గొన్ని తమ ప్రాంతాలను పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ లో గ్రామని శుభ్రంగా ఉంచుతాము అని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్ కి అందిస్తామని మరుగుదొడ్లును ఉపయోగిస్తామని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ గ్రామ ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని చిరునవ్వు తో పలకరిస్తూ సమస్యలు తీరుస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు డీలర్ మీనుగు శంకర్ పంచాయతీలి లికార్యదర్శి కిరణ్ కుమార్ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా భవిష్య జన్మదిన వేడుకలు..



తల్లాడ, అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: లయన్స్ క్లబ్ ప్రతినిధి, మారెళ్ల వెంకటేశ్వరరావు, మణి దంపతుల మనువరాలు, వంశీకృష్ణ, రష్మిత దంపతుల కుమార్తె భవిష్య జన్మదిన వేడుకలను శనివారం రాత్రి అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారెళ్ల మమత ఆ చిన్నారితో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. మారెళ్ళ వెంకటేశ్వరరావు అందించిన సుమారు 10వేలు విలువచేసే దుస్తులను గ్రామ సేవకులకు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారి బర్త్డే సందర్భంగా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ వారు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, సెక్రటరీ నంబూరి కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, పూర్వపు అధ్యక్షులు పులబాల వెంకటేశ్వరావు, యచవరపు వెంకటరెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికీ వెంకటేశ్వర్లు, దగ్గుల ప్రభాకర్ రెడ్డి, పొట్టేటీ అంకిరెడ్డి .కోడూరి రాము పాల్గొన్నారు.

## నాదెండ్లకు ఘన నివాళులర్పించిన సిపిఐ నాయకులు



బోనకల్, అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: సంఘ సేవకుడు, ప్రముఖ వైద్యుడు నాదెళ్ల కిషోర్ కుమార్ కు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి ఆదివారం నివాళు లర్పించారు. ఇటీవలకిషోర్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు ఆయన సంస్కరణ సభను మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల కేంద్రమైన బోనకల్లో ఆర్ఎంపి వైద్యునిగా అందరికీ సుపరచిరపరిచితుడని, 40 ఏళ్ల నుంచి బోనకల్ ప్రాంతంలో వైద్య వృత్తిని కొనసాగిస్తూ వచ్చారన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సుపచిరపరిచితుడైన డాక్టర్ కిషోర్ సామాజిక సేవలోనూ ముందు వరుసలో నిలిచే వారన్నారు. డబ్బుల గురించి ఆలోచించకుండా వైద్యం అందించడానికే తొలి ప్రాధాన్యతనిచ్చేవారని, బహుశా ఈ ప్రాంతంలో ఆయన వైద్య సాయం పొందని వారు లేరంటే అతిశయోక్తి కాదన్నారు. నాదెండ్ల కిషోర్ కుమార్ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సాయం అందించారన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించే వారని, బోనకల్ లో రెండేళ్ల నుంచి కిషోర్ కుమార్ సతీమణి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. దశాబ్ద కాలం పాటు పాత్రికేయ వృత్తిలో కూడా కొనసాగారన్నారు. సేవాభావం కలిగిన కిషోర్ కు క్యాన్సర్ వ్యాధి సోకి మరణించడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ పైడిపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెంలో స్వచ్ఛత కార్యక్రమం..




తల్లాడ, అక్టోబర్ 1 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం శ్రవదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, సెక్రెటరీ పోరళ్ళ వేణు చేతులమీదగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చెత్తాచెదారం లేకుండా వీధులన్ని శుభ్రంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ ఒకటో తేదీ లో స్వచ్ఛత కార్యక్రమములో భాగంగా గ్రామాన్ని శుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ నియమితులైన పి.మహేష్ మహారాజ్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: మహేష్ మహారాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్న కి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం అన్నకి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్ అన్న గారికి, చిలుక మధుసూదన్ రెడ్డి అన్న కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గురునాథ్ రెడ్డి అన్నగారికి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ రంగ ప్రవేశం ప్రారంభం మొదలైంది ఇకనుంచి కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలోని ప్రతి గ్రామ స్థాయి లో ముందుకు తీసుకపోవాడానికి తన వంతు కృషి చేస్తూ పార్టీ గెలుపు కోసం నిరంతరం కష్టపడుతానని తెలిపారు.

## ఆశా వర్కర్ల సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 1ఈరోజు ప్రతినిధి: ఆశ వర్కర్ల న్యాయమైన సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె 7వ రోజు ఆశా వర్కర్లు సమ్మెలో "కళ్ళకు గంతలతో" నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన ఆశ వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ గుర్తించి "గ్లోబల్ హెల్త్ లీడర్స్" అని అవార్డును ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని, కానీ వారి సమస్యలు గుర్తించి పరిష్కరించడం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇవ్వాలని అన్నారు. ఆశ యూనియన్ రాష్ట్ర నాయకులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో మరింత ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లలిత, సురేఖ,శకుంతల, కవిత, వాణి, యశోద, సుమిత్ర,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 1 ఈరోజు ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ దాద్ పల్లి గ్రామానికి చెందిన నార్సింగ్ గణేష్ గౌడ్ %ూ%'/, కిష్టయ్య గౌడ్ గారికి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఈ రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి 27000/- రూపాయల చెక్కును అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ రాజు నాయక్, దాద్ పల్లి ఉపసర్పంచ్ నార్సింగ్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# సినిమాస్పాట్

## యాక్షన్ ప్యాకెడ్ గా శివ రాజ్ కుమార్ "ఘోస్ట్" ట్రైలర్




కన్నడ సీనియర్ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ హీరోగా దర్శకుడు శ్రీని కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా చిత్రమే " ఘోస్ట్". మరి ఎప్పటి నుంచో రిలీజ్ కి రావాల్సిన ఈ చిత్రం అయితే మేకర్స్ ఇప్పుడు రిలీజ్ ని దసరా కి ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పుడు మేకర్స్ అవైటెడ్ ట్రైలర్ ని పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయించారు. మరి తెలుగు వెర్షన్ లో అయితే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి చేతులు మీదుగా లాంచ్ చేసిన ఈ ట్రైలర్ అయితే ఇంట్రెస్టింగ్ గా పవర్ ఫుల్ యాక్షన్ ప్యాకెడ్ గా ఉందని చెప్పాలి. దర్శకుడు శ్రీని శివ రాజ్ కుమార్ పాత్రని బాగా ఎలివేట్ చేసే ప్రయత్నం అయితే ఇందులో చేసాడు. మెయిన్ గా ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్ మాత్రం స్టన్నింగ్ గా ఉన్నాయని చెప్పొచ్చు. అలాగే యంగ్ వెర్షన్ లో ఉన్న శివ రాజ్ కుమార్ లుక్స్ ని కూడా మేకర్స్ చూపించారు. అలాగే సంగీత దర్శకుడు అర్జున్ జన్య కూడా తన స్కోర్ తో సాలిడ్ వర్క్ ని అందించాడు. మరి ఈ అక్టోబర్ 19న రిలీజ్ అయ్యే ఈ చిత్రం ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా "వాల్తేరు వీరయ్య"





మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ వాల్తేరు వీరయ్య. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సినిమా ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయిపోయింది. ఈ చిత్రం ఈ దసరా పండుగ సందర్భంగా జెమిని టీవీ ఛానల్ లో ప్రసారం కానుంది.అయితే ఇంకా డేట్ అండ్ టైమ్ ను ప్రకటించలేదు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో రవితేజ, కేథరిన్ థెరిస్సా, ప్రకాష్ రాజ్, బాబీ సింహ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రం ను మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించారు. ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## ఈషారెబ్బా అవకాశాలు కావాలనే కాలదన్నింది!



తెలుగమ్మాయి ఈషారెబ్బా కెరీర్ జర్నీ ఎలా ఉందో తెలిసిందే. నటిగా చాలా సినిమాలు చేసింది. కానీ అరవింద సమేత వీరరాఘవ లాంటి పెద్ద సినిమా పడే సరికి అమ్మడికి మంచి పేరొచ్చింది. హీరోయిన్ ఛాన్స్ కాకపోయినా కీలక పాత్ర ఈషారెబ్బాకి మంచి ఐడెంటిటీని తీసుకొచ్చింది. సవ్యసాచి మోస్ట్ ఎలిజిబు ల్ బ్యాచ్ లర్ లాంటి సినిమాల్లో చిన్న రోల్స్ కి పరిమితమైన అరవింద సమేతలో రోల్ తో మాత్రం ప్రత్యేకంగా ఫోకస్ అయింది. అలాగే కోలీవుడ్ లోనూ రెండు..మూడు సినిమాలు చేసింది. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా నటిస్తోన్న మామా మశ్చీంద్రలో నటిస్తోంది. ఇది గాక కొన్ని కొత్త అవకాశాలు చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కెరీర్ ప్రారంభించి పదేళ్లు అయినా అనుకున్నంత బిజీ కాలేదు. తాజాగా ఇలా ఖాళీగా ఉండటానికి ఓ కారణం కూడా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించింది. అరవింద సమేత తర్వాత అదే తరహా పాత్రలు చాలా సినిమాల్లో వచ్చాయట. కానీ తానే నచ్చక నటించలేదుట. ఒకే రకమైన పాత్రలు చేస్తే కొత్తదనం ఉండదని భావించి వచ్చిన అవకాశాలు వదులుకున్నట్లు తెలిపింది. మూస పాత్రలు చేయడం అంటే తొలి నుంచి నచ్చదట. ఏ పాత్ర చేసినా అందులో కొత్తదనం కోరుకుంటానని.. అలాంటి ఆఫర్లు వచ్చినప్పుడు ఎలాంటి సినిమా అనేది ఆలోచించకుండా సైన్ చేస్తుందిట. ప్రస్తుతం విక్రమ్ ప్రభుతో ఓ సినిమా చేస్తుందిట. ఇందులో తన పాత్ర డిఫరెంట్ గా ఉంటుంది... ప్రేక్షకులకు నచ్చుతుందని ధీమా వ్యక్తం చేసింది. అలాగే తెలుగులో దయా-2 అనే ఓ సిరీస్ లో నటించాల్సి ఉందిట. ఇక మామా మశ్చీంద్రలో హీరోయిన్ గా ఎవరైతే బాగుంటుంది అనుకుంటోన్న సమయంలో ఈషా అయితే బాగుంటుందని సుదీర్ బాబు ఈ పాత్రకు తనని రిఫర్ చేసారుట. అలా ఈ సినిమాలో అమ్మడు అవకాశం అందుకున్నట్లు తెలుస్తోంది.

## టైగర్ నాగేశ్వరరావు.. రేణు దేశాయ్ క్యారెక్టర్ అసలు కథ!




మాస్ మహారాజా రవితేజ కెరీర్ లోనే బిగ్ బడ్జెట్ మూవీ గా రాబోతున్న సినిమా టైగర్ నాగేశ్వరరావు. స్టువర్టుపురం గజదొంగ నాగేశ్వరరావు జీవిత ఆధారంగా ఈ సినిమాను దర్శకుడు వంశీ తెరపైకి తీసుకు వస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ టీజర్ సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతుంది అని చిత్ర యూనిట్ భారీగానే ఖర్చు చేసింది. పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్ అవుతుందని నమ్మకంతో కనిపిస్తున్నారు. అంతేకాకుండా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్ కూడా ఒక స్పెషల్ బజ్ అయితే క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్ గా నుపూర్ సనోన్ నటించిన విషయం తెలిసిందే. ఇక సీనియర్ నటిమని రేణు దేశాయ్ ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇక సంబంధించిన ఒక స్పెషల్ పోస్టర్ను కూడా నేడు విడుదల చేశారు. ఇందులో రేణు దేశాయ్ హేమలత లవణం అనే పాత్రలో కనిపించబోతున్నారు. ఒక చంటి పాపను తన ఒడిలో పెట్టుకుని ఉన్న స్టిల్ను ఈ పోస్టర్ లో హైలెట్ చేశారు. అయితే ఇందులో ఆమె పాత్రకు సంబంధించిన అనేక రకాల అంశాల్లో ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు నిజజీవితంలో అయితే హేమలత లవణం అనే పాత్ర నిజంగానే ఉంది. నాస్తిక సమాజానికి చెందిన కొందరు అప్పట్లో స్టువర్టుపురం దొంగలలో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇక అందులో హేమలత లవణం కూడా ఆమె భర్తతో కలిసి వారిని మంచి దారిలో పెట్టారు. అయితే టైగర్ నాగేశ్వరరావు కూడా ఆమె మార్చడానికి ప్రయత్నాలు చేశారు. అదే పాత్రలో ఆమె ఇప్పుడు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. అయితే నిజానికి టైగర్ నాగేశ్వరరావు, హేమలత లవణం మాట మొదట విన్నప్పటికీ ఆ తర్వాత అయితే వినకుండా మళ్ళీ దొంగ గానే కొనసాగాడు. అనంతరం పోలీసుల ఎన్కౌంటర్లో చనిపోయాడు. మరి ఈ సినిమాలో హేమలత లవణం పాత్రను అలాగే చూపిస్తారా? లేదంటే మరొక కోణంలో చూపిస్తారా అనేది విడుదల తర్వాత తెలుస్తుంది. అలాగే ఈ సినిమాతో రేణు దేశాయ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మరిన్ని అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

## ఓల్డ్ సిటీలో కబాబ్ లు కుమ్మేస్తుందిట!



సెలబ్రిటీ వరల్డ్ లోకి అడుగు పెడితే నోరు కట్టేకోవాల్సిందే. హీరోయిన్ లుక్ మెయింటెన్ చేయాలంటే? తినుబండారాలకు దూరంగా..ఫిట్ నెస్ కి చాలా దగ్గరగా ఉండాలి. నిత్యం యోగా..జిమ్ అంటూ ఆకర్షించే స్కిన్ టోన్ మెయింటెన్ చేయాలి. అందుకు తప్పనిసరిగా డైట్ ఫాలో అవ్వాల్సిందే. న్యూట్రీషన్లు ..డైటీషియన్లు ఏది సూచిస్తే అదే తినాలి. ఆ రకంగా పరిమితంగానే ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో పుడీలు ఎంత ఫీల్ అవుతారో చెప్పక్కర్లేదు. ప్రభాస్..ఎన్టీఆర్ లే అందుకు మంచి ఉదాహరణ. ఇద్దరు మంచి ఫుడ్ ప్రియులు. కానీ హీరోలయ్యారు కాబట్టి ఇష్టమైన వంటకాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఈ జాబితాలో చాలా మంది హీరోయిన్లు కూడా ఉన్నారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ సయి మంజ్రేకర్ కూడా ఆ కోవకు చెందిన నటే. మేజర్ గని లాంటి చిత్రాల్లో నటించిన అమ్మడు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితవే. మహేష్ మంజ్రేకర్-మేధా మంజ్రేకర్ వారసురాలిగా తెరంగేట్రం చేసిన అమ్మడు ఇటీవల రిలీజ్ అయిన స్కందలోనూ నటించిన సంగతి తెలిసిందే. అటు బాలీవుడ్ సినిమాలతోనూ బిజీగా ఉంది. ఈ బ్యూటీ కూడా మంచి పుడీ. ఫాస్ట్ ఫుడ్ చూస్తే తినకుండా ఉండలేదుట. నోరు కట్టుకోవడం చాలా కష్టమంటోంది. మోదక్..గులాబ్ జామున్... రసగుల్లా లాంటివి చూస్తే నోరు ఊరుకోదుట. డైటింగ్ వల్ల ఇప్పుడు నోరు కట్టేసుకుందిట. అయితే పండగలు.. పుట్టిన రోజులు వస్తే మాత్రం ఒట్టు తీసి గట్టున పెడుతుందిట. ఫుల్లుగా తనకు ఇష్టమైనవి అన్నీ కడుపునిండా లాగించేస్తుందిట. ఇక హైదరాబాద్ ఎప్పుడొచ్చినా వచ్చిన పప్పు టమోటో..గోంగూర పచ్చడి అస్సలు మిస్ అవుదుట. ఇక నాన్ వెజ్ లో కాబాబ్ లు చూస్తే క్షమించిందట. ప్రత్యేకంగా ఓల్డ్ సిటీ వెళ్లి మరీ తింటుందిట. అక్కడ ఎన్ని రకాల కబాబ్ లు అందుబా టులో ఉంటే అన్నింటిని లాగించేస్తుందిట. ఇండియాలోనే కబాబ్ లకు ఆ ప్లేస్ చాలా స్పెషల్ అంటోంది. అక్కడున్నంత టేస్ట్ ఇంకెక్కడా రాదు. అక్కడికి వెళ్లడం కూడా పెద్ద ఇబ్బంది కాదు అంటోంది.



## "భగవంత్ కేసరి" రెండో సాంగ్ డేట్ ఫిక్స్!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం "భగవంత్ కేసరి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ చేసుకొని రిలీజ్ కి సన్నద్ధం అవుతుండగా మేకర్స్ ఆల్రెడీ ఓ సాంగ్ ని లాంచ్ చేశారు. ఇక ఇపుడు ఈ చిత్రం నుంచి రెండో సాంగ్ ని లాంచ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.మరి ఉయ్యాలో ఉయ్యాలా అంటూ సాగే ఈ సాంగ్ పై ఓ బ్యూటిఫుల్ పోస్టర్ ని మేకర్స్ అయితే ఇప్పుడు లాంచ్ చేశారు. ఇందులో బాలయ్య తన పక్కన ఓ చిన్నారి కనిపిస్తున్నారు. ఇక దీనితో ఈ సాంగ్ ని అయితే ఈ అక్టోబర్ 4న రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. థమన్ సంగీతం అందించిన ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి మరి. ఇక ఈ చిత్రానికి షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించగా ఈ అక్టోబర్ 19న చిత్రం రిలీజ్ కాబోతుంది.

Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.